సంపుటి: 1 | సంచిక: 238 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 28 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ఉద్యోగులు తిరగబడే రోజులు దగ్గరలోనే..

- విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి
- సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ లేఖ

2 లో..

పంచాయితీ బకాయిలకు

రూ.1,300 కోట్లు కేటాయింపు

రూ.కోటి బకాయి ఉన్న పంచాయితీలకు వెంటనే విడుదల.. మంత్రి కేటీఆర్ ప్రకటన

దర్యాప్తు ఇంకెంత కాలం

వైఎస్ వివేకా కేసు జాప్యంపై సుప్రీం ఫైర్

న్యూఢల్లీ,మార్చి27(యదార్ధవాది) మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ రిపోర్టులో ఎక్కడ చూసినా రాజకీయ వైరం అని మాత్రమే రాశారని చెప్పింది. విచారణ అధికారిని మార్చాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేసింది. కేసు దర్యాప్తు వేగంగా సాగడం లేదని దర్యాప్తు అధికారిని మార్చాలని కోరుతూ ఈ హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులసమ్మ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. దర్యాప్తు పురోగతిపై సీల్డ్ కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు అధికారి సరిగానే విచారణ చేస్తున్నారని గత వారం సుప్రీంకోర్టుకు సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ తెలిపారు. విచారణ సందర్భంగా వివేకా హత్య కేసు దర్యాప్తు ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గత సోమవారం వాదనల సందర్భంలో వివేకా హత్య కేసు దర్యాప్తు ఎందుకు పూర్తి చేయడం లేదని కోర్టు సీబీఐని ప్రశ్నించింది. దర్యాప్తు అధికారి విచారణను ఎందుకు జాప్యం చేస్తున్నారని అడిగింది. విచారణ త్వరగా ముగించలేక పోతే మరో దర్యాప్తు అధికారిని ఎందుకు నియమించకూడదని ప్రశ్నించింది. దర్యాప్తు వేగంగా సాగటం లేదని.. దర్యాప్తు అధికారులు మార్చాలని కోరుతూ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిర్వహించిన సర్వోన్నత న్యాయస్థానం.. వివేకా హత్య కేసును ఇంకా ఎంత కాలం విచారణ చేస్తారని ప్రశ్నించింది. కేసు అంతా రాజకీయ దురుద్దేశ్యంతో కూడినదేనని మిగతా 2లో..

సిరిసిల్ల పర్యటనలో బీజేపీ, కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్

సిరిసిల్ల మార్చి27(యదార్ధవాది) బ్రోకరిజం చేస్తున్నదే బీజేపి నేతలని మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదానీకి అన్నీ చేస్తున్న మోడీని మేం బ్రోకర్ అని అన్నామా, మాకు సంస్కారం ఉంది అలా అని అనేమని చురకులు అంటించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ఓ బ్రోకర్ అని మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేలను కొనాలని చూసినోడిని ఏమనాలి? అని ప్రశ్నించారు. ఎంపీలు బండి సంజయ్, రేవంత్ రెడ్డి ఒక్క పరీక్ష అయినా రాశారా? అని ప్రశ్నించారు. తానే పేపర్లు అమ్ముకుని బతుకుతున్నానా అని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఇజ్జత్, మానం ఉందా అని నిలదీశారు. గుజరాత్‌కు చెప్పులు మోస్తున్నావా సంజయ్ అని ప్రశ్నించారు. దోస్త్ ఆదానీ కోసం మోదీ బొగ్గు, విమానాలు రాసి ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ, పారిశ్రామికవేత్త అదానీలే డబుల్ ఇంజిన్లు అని కేటీఆర్ విమర్శించారు. అలా అని మేము మోడీని బ్రోకర్ అన్నామా..మీకు సంస్కారం లేకున్నా మాకు లేదని అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని పట్టుకుని బ్రోకర్ అంటావా? అని అడగండి. నీ ప్రధాని అదానీకి బ్రోకర్ అని మేము అనలేమా? నేను సిరిసిల్లకు ఎన్నో విద్యా సంస్థలను తెచ్చాను. నువ్వు తెచ్చిన ఓ చిన్న బడిని చూపెట్టు సంజయ్' అని కేటీఆర్ సవాల్ విసిరారు. సభలో ఓ పేపర్‌లో వచ్చిన బండి సంజయ్ వార్తను కేటీఆర్ చదివారు. డైలాగులు కొట్టడం ఈజీనే కానీ పని చేయడమే కష్టమని అన్నారు. సీఎం కేసీఆర్ పై బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని అలా మాట్లాడే సంస్కారం తనకు లేదన్నారు. తాను పేపర్ లీక్ చేసి బతుకుతున్నానా అని ప్రశ్నించారు. ఇక ప్రధానీ మోడీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ పుట్టుక గురించి మోడీ పార్లమెంటు సాక్షిగా అవమాన పరిచారని అన్నారు.మోడీ తన దోస్తులకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ అంటే ప్రధాని, అదానీ అని విమర్శించారు. అదానీ కోసం మోడీ ఎంతకైనా తెగిస్తారని చెప్పారు. తెలంగాణపై కేంద్రం వివక్షను చూపిస్తుందని. రాష్ట్రాన్ని శత్రువుగా మిగతా 2లో..

కవిత పిటిషన్ మూడు వారాలకు వాయిదా

ఈడీ సమన్లపై స్టేకు సుప్రీం నిరాకరణ

న్యూఢల్లీ,మార్చి27(యదార్ధవాది)ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. ఈడీ తనను అరెస్ట్ చేయొద్దన్న కవిత అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఢల్లీ మద్యం కేసులో ఈడీ సమన్లపైనా కోర్టు ఎలాంటి స్టే ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. పీఎంఎల్ఏ కింద మహిళలను ఈడీ కార్యాలయంలో ప్రశ్నించడంపై విచారణకు సుప్రీం అంగీకరించింది. ఇదే తరహా వినతితో ఉన్న నళిని చిదంబరం పిటిషన్ తో కవిత పిటిషన్ ను జతచేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత కేసు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ మార్చి 11న తొలిసారి విచారించింది. ఆ తర్వాత 16న మరోసారి హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. అయితే చట్టప్రకారం మహిళలను వారి ఇంటిదగ్గరే విచారించాల్సి ఉన్నా, ఈడీ కార్యాలయానికి తనను పిలవడాన్ని సవాల్ చేస్తూ కవిత మార్చి 14న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె తరఫు న్యాయవాదులు 15న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. సీజేఐ మాత్రం అందుకు తిరస్కరించి ఈ నెల 24న విచారిస్తామని చెప్పారు. కానీ ఆరోజు కేసు విచారణకు రాలేదు. దీంతో 27వ తేదీన జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. ఢల్లీ లిక్కర్ స్కాం విచారణను మిగతా 2లో..

నాన్నను అవమానించారు.. రాహుల్‌ను దేశద్రోహి అంటున్నారు

బీజేపీపై ప్రియాంక ఫైర్

న్యూఢల్లీ,మార్చి27(నిఘా న్యూస్) ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ట్విట్టర్ బయోని 'డిస్ క్వాలిఫైడ్ ఎంపీ'గా మార్చుకున్నారు. తాజాగా గాంధీ కుటుంబ వారసత్వం, బలాన్ని హైలెట్ చేస్తూ రాహుల్ ఇన్ స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. తన సోదరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మూడు దశాబ్దాల నాటి సంఘటనను వివరిస్తూ చేసిన ఆవేశ భరిత ప్రసంగానికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 2019 పరువు నష్టం కేసులో దోషిగా తేలిన రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ ఎంపీగా అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రాహుల్ పై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం దేశవ్యాప్తంగా 'సంకల్ప్ సత్యాగ్రహ' దీక్షలు చేపట్టింది. ఢల్లీ'లోని రాజ్‌ఘాట్ వద్ద చేపట్టిన దీక్షలో ప్రియాంక గాంధీ పాల్గొని మాట్లాడారు. తన తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అంత్యక్రియల సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని మోస్తూ రాహుల్ ఆర్మీ ట్రక్కు వెనుక నడిచిన సంఘటనను గుర్తు మిగతా 2లో..

పార్లమెంట్ ముందుకు పోలవరం నివేదిక

2లో..

పేలేరు భూఆక్రమాలపై సీఎం జగన్‌కు లోకేశ్ లేఖ

2లో..

డీఎస్ మళ్లీ ట్విస్ట్

24 గంటలు గడవక ముందే కాంగ్రెస్‌కు రాజీనామా

2లో..

అధికారిక ఇల్లు ఖాళీ చేయాలని రాహుల్‌కు నోటీసులు

2లో..

గవర్నర్‌తో సీఎం జగన్ సమావేశం

2లో..

రుంగా నిలిచిందన్నారు. కేంద్రం ఆదాయ్‌లు అయితే ఇస్తుంది కానీ నిధులను మాత్రం ఇవ్వదం లేదని చెప్పారు. రూ. కోటి బకాయిలున్న గ్రామాలకు వెంటనే నీరందిన విదంలం చేస్తామని, ఇంకుకోసం రూ. 1300 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లుగా తెలిపారు. మా మాట కాదు మోదీ, సంజయ్ మాట దానీ చేయండి. కరీంనగర్‌కు ఏం చేసినవో చెప్పు సంజయ్ అని నిలదీయండి. హైదరాబాద్ నగర తాగ్రీళ్లగని మియాపూర్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రైలట్ రోహిత్‌రెడ్డి (శాంపురు),గుప్పుల బాలరాజు (అచ్చంపేట), టీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ద్రళికి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్కరికీ రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని.. దాంతోపాటు కాంట్రాక్టులు కూడా ఇప్పిస్తామని ప్రలోభానికి గురిచేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈ కేసులో వీఓలే సంతోష్‌కు సీఆర్‌పీసీ 41ఏ కింద సిట్ నోటీసులు జారీ చేసింది.కరీంనగర్ ఎంపీగా నాలుగోళ్లలో ఏం పీకినవని నిలదీయాలని విద్యార్థులకు కేటీఆర్ పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.కేటీఆర్ పర్యటన

కవిత పిటిషన్ 3 వారాలకు వాయిదా

మొదటిపేజీ తరువాయి..

ఈడీతో కాకుండా కోర్టు పర్యవేక్షణలోని సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయాలంటూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును కోరారు. ఈడీ విచారణను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో అభ్యర్థించారు. ఈడీ సమన్ల రద్దు చేయాలని, మహిళలను ఇంటి వద్దే విచారణ చేయాలని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్ చేశారు. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. గతంలో దాఖలు చేసిన నళిని చిదంబరం పిటిషన్‌కు ఈ కేసును ట్యాగ్ చేసిన సుప్రీంకోర్టు.. కేసు విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. మహిళలను ఈడీ ఆఫీస్‌కు పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో నళిని పిటిషన్ దాఖలు చేశారు. చట్టప్రకారం మహిళలను వారి ఇంటిదగ్గరే విచారించాలి, ఉన్నపళ్లంటికి ఈడీ కార్యాలయానికి పిలవడాన్ని సవాల్ చేస్తూ కవిత మార్చి 14న సుప్రీంకోర్టులో పిటిషన్ చేశారు. ధర్టీ ఓక్లర్ స్ట్రాం విచారణను ఈడీతో కాకుండా, కోర్టు పర్యవేక్షణలోని సిట్ ఏర్పాటు చేసి, విచారణ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును కోరారు. ఈడీ విచారణను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ద్వారా ఈ అభ్యర్థన చేశారు. ఈడీ సమన్లు రద్దు చేయాలని, మహిళలను ఇంటి వద్దే విచారణ చేయాలని, తనకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు ఎమ్మెల్సీ కవిత. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. మరోవైపు, తమను సంప్రదించకుండా ఆదేశాలు ఇవ్వొద్దని ఈడీ కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

అధికారిక ఇల్లు ఖాళీ చేయాలని రాహుల్ నోటీసులు

సూర్యాపేట్ మార్చ్27(యాదార్థవాది)రాహుల్‌పై ఎంపీగా అనర్హత వేటు పడిన రెండు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. తీసుకోవడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వయనాడ్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నప్పుడు రాహుల్ గాంధీకి కేటాయించిన ఇంటిని ఖాళీ చేయాలంటూ లోక్ సభ హౌసింగ్ ప్యానెల్ నోటీసులు జారీ చేసింది.సోమవారం ఈ మేరకు రాహుల్ గాంధీకి సమాచారం ఇచ్చింది ప్యానెల్.రాహుల్ గాంధీ 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి మొదటిసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినప్పుడు ఆయనకు ద్రళ్లిలో తుగ్లక్ రోడులో ఇల్లును కేటాయించారు. అదే ఇంట్లో రాహుల్ ఇప్పటివరకు కొనసాగుతున్నారు. ఏప్రిల్ 22 లోపు ఇల్లు ఖాళీ చేయాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. ఎంపీగా అనర్హత వేటు పడటంతో ఈనర్థయం తీసుకున్నట్లుగా ప్రకటించింది ప్యానెల్ . ఇక నుంచి నెలవారీగా అందే జీతం, అలవెన్సులు, ఫోన్ , మెడికల్ సౌకర్యాలు కూడా రద్దు కానున్నాయి. అనర్హత వేటు పడిన ఎంపీకి ప్రభుత్వ బంగ్లాలో ఉండే అర్హత లేదని ప్యానెల్ స్పష్టం చేసింది. మోదీ పేరుపై కామెంట్,, చేసిన కేసులో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ వెంటనే బెయిల్ మంజూరు చేసిన తీర్పుపై అప్పీల్ చేసుకోవటానికి 30 రోజుల గడువు కూడా ఇచ్చింది కోర్టు. తీర్పుపై అప్పీల్ చేసుకునే లోపే.. సూరత్ కోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం చకచకా చర్యలు తీసుకుంది. మొన్నటికి మొన్న టీన్ క్వాలిఫై చేయగా ఇప్పుడు ఎంపీగా కేటాయించిన ఇంటిని ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చింది.

గవర్నర్‌తో సీఎం జగన్ సమావేశం

అమరావతి,మార్చ్27(యాదార్థవాది)ఏపీ సీఎం జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్ తో భేటీ ముగిసింది. దాదాపు గంటన్నర పాటు గవర్నర్ తో జగన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులతో పాటు అసెంబ్లీ సమావేశాల తీరుపై ఆయనతో చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ, ఎన్నికల ఫలితాలపైన చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫ్రాస్ ఓటింగ్ కు పాల్పడారని నలుగురు ఎమ్మెల్యేలను వైసీపీ సస్పెండ్ చేసింది. దీన్ని జగన్ గవర్నర్ కు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాటు విశాఖలో జరిగే జీ 20 ప్రతినిధుల సమావేశం ఏర్పాటుపై గవర్నర్ కు వివరించినట్లు సమాచారం. విశాఖలో మార్చి 28, 29 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. దీనిలో 45 దేశాల ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు సీఎం జగన్ 28 న విశాఖ చేరుకోనున్నారు.

నన్ను అవమానించారు అన్ను దేశద్రోహి అంటున్నారు: ప్రియాంక

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ ప్రియాంక ఆవేశభరిత ప్రసంగం చేశా రు. '32 ఏళ్ల క్రితం, మా నాన్న (రాజీవ్ గాంధీ) హోతక కాయం అంత్యక్రియల కోసం తీన్‌మార్తి భవన్ నుంచి బయలు దేరుతోంది. పార్థివదేహాన్ని మోస్తూ రాహుల్ నడి ఏందలో ఉల్లి ట్రక్కు మనకే నడిచారు. అప్పుడు మా నాన్న మృతదేహానికి తీవ్రద్రోహం చుట్టూ చుట్టారు. కానీ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మా నాన్నను మీరు అవమానించారు. ఇప్పుడు ఆ అమరవీరుని కుమారుడిని దేశద్రోహి అంటున్నారు. అతని దేశభక్తిని ప్రశ్నిస్తున్నారు. నెహ్రూ ఇందిరేవరు ఈ కుటుంబం ఎందుకు ఉపయోగించలేదని పార్లమెంటులో ప్రధాని ఎద్దేవా చేశారు. అలా ప్రశ్నించి మీరు మా మొత్తం కుటుంబాన్ని, కశ్మీరీ పండిట్ల సంప్రదాయాన్ని అవమానించారు' అని ప్రియాంక పేర్కొన్నారు. ఈ వీడియో షేర్ చేసిన రాహుల్.. 'నిజం, ధైర్యం, త్యాగం ఇది మా వారసత్వం. ఇదే మా బలం కూడా' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

..పోలవరం నివేదిక

అమరావతి, మార్చ్ 28,(యాదార్థవాది) పోలవరం ప్రాజెక్టు పురోగతి నివేదికను కేంద్రం ప్రభుత్వం నేడు పార్లమెంటు ముందుంచింది. 2017-18 ధరల మేరకు సవరించిన అంచనా వ్యయం రూ.47,725 కోట్లు అని కేంద్రం వెల్లడించింది. 2019లో తమ వద్దకు వచ్చిన సవరించిన అంచనా వ్యయం రూ.55,548 కోట్లు అని తెలిపింది. ప్రతిపాదిత అంచనాలను కేంద్ర జలశక్తి శాఖ సాంకేతిక సలహా కమిటీ అంగీకరించిందని కేంద్రం వివరించింది. ఆర్సీసీ అధ్యయనంలో అంచనా వ్యయం రూ.47,725 కోట్లుగా నిర్ధారణ అయిందని పేర్కొంది. 2013-14 ధరల ప్రకారం అంచనా వ్యయం రూ.29,027 కోట్లు అని కేంద్రం వెల్లడించింది. భూసేకరణ, పరిహారం, పునరావాస ఖర్చుల వల్లే అంచనా వ్యయం పెరిగిందని వివరించింది. రాష్ట్రం చేసిన ఖర్చులో ఇప్పటివరకు రూ.13,463 కోట్లు ఇచ్చామని కేంద్రం స్పష్టం చేసింది. పోలవరం నవరించిన అంచనాలపై రాజ్యసభలో టీడీపీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు సమాధానమిచ్చింది. తొలి దశలో పోలవరంలో 41.15 మీటర్ల వద్ద నీరు నిల్వ చేయడం జరుగుతుందని కేంద్రం వెల్లడించింది. నవరించిన అంచనాలపై ఒక కమిటీ రెండు సిఫారసులు చేసిందని వివరించింది. నవరించిన అంచనాలను కేంద్రం చెల్లిస్తుందా? అని కనకమేడల ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్రం పోలవరం ప్రాజెక్టు నివేదికను సభ ముందుంచింది.

అనుకున్నారా? సిరిసిల్ల మెడికల్ కాలేజీ ప్రారంభమై వ్యతుంది అనుకున్నామా? మరి విద్యార్థులు అద్దం వచ్చి లొల్లి పెట్టినప్పుడైనా? టీఆర్ఎస్ మెడికల్ కాలేజీ ఇచ్చిన జీవోలో ఎక్కడా? తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని దొర్కాగ్యపు ప్రధాని ఎక్కడా? ఆయనతో మనకు పోలికనా..? ఒక్క మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తీసుకువచ్చినట్లు చెప్పగలరేమో. నువ్వు తెచ్చిన బుద్ర పాఠశాల నైనా చూసినావా? మా నేతన్నలకు సిరిసిల్లలో వేలకోట్ల ఆర్థర్ల బతుకమ్మ చీరలకు నేను. ఆర్‌ఓఏ ఆర్థర్ల తెచ్చింది రాష్ట్ర ప్రభుత్వం నుంచి. మరి నువ్వు చూపిస్తావా? నేతన్నలకు చేసిన పని. నువ్వు చేసింది ఏమైనా ఉందా? ఇక్కడ అపరల్ పార్క్ ఉన్నది. కొత్తగా కదుతున్నమీ వర్కర్ టూ టనర్. రూ.400కో ట్లతో 1100 మందిని ఓనర్లు చేయబోతున్నాం. నిన్నే మొన్న అధ్భమైన ఆరోపణలు చేశారు. నేను నమ్మాలా? ఏదాల్లా? ఆయన తెలికి. రేవేంతేర్రెడ్డి, బండి సంజయ్ ఇంకా అంతరం మాటలు వింటే నాశైతే ఒకటే అనిపించింది. జీవితంలో పీరంతా ఒక్క పర్ఫక్షనైనా రాశారో లేదో నాశైతే దౌటే. పీళ్లకు చదుకున్నదా? రేవంత్ రిగ్ ఏందో ఎవరికైనా తెలుసా? నిజామాబాద్ ఆయనది పీకే రిగ్. రాజస్థాన్‌లో దొంగ రిగ్ పెట్టి దొరికిపోయిండు. ఇక్కడ ఆయన ఇప్పున్నడు. కీఎనరెడ్డేమో ఆయన గురించి చెబితే బాగుండదు. కుర్‌కురే పేపర్. నేను చాలాయంది తెచ్చుకున్న. ఈ పేపర్లలో కానీ.. నేను అన. మాకు సంస్కారం ఉంది కాబట్టి నేను అన. దేశమంతా అంటుంది నేను అన. మాకు చేత కాదా? మాకు మాటలు రావా? నేను నిరిసిల్లకు మెడికల్ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజీ, వ్యవసాయ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తీసుకువచ్చినట్లు వెల్లరించాను. నువ్వు తెల్సిన బుద్ర పాఠశాల నైనా చూసినావా? మా నేతన్నలకు సిరిసిల్లలో వేలకోట్ల ఆర్థర్లు బతుకమ్మ చీరలకు నేను. ఆర్‌ఓఏం ఆర్థర్లు తెచ్చింది రాష్ట్ర ప్రభుత్వం నుంది. మరి నువ్వు చూపిస్తావా? నేతన్నలకు చేసిన పని. నువ్వు చేసింది ఏమైనా ఉందా? ఇక్కడ అపరల్ పార్క్ ఉన్నది. కొత్తగా కదుతున్నమీ వర్కర్ టూ టనర్.. రూ.400కో ట్లతో 1100 మందిని ఓనర్లు చేయబోతున్నాం. నిన్నే మొన్న అధ్భమైన ఆరోపణలు చేశారు. నేను నమ్మాలా? ఏదాల్లా? ఆయన తెలికి. రేవేంతేర్రెడ్డి, బండి సంజయ్ ఇంకా అంతరం మాటలు వింటే నాశైతే ఒకటే అనిపించింది. జీవితంలో పీరంతా ఒక్క పర్ఫక్షనైనా రాశారో లేదో నాశైతే దౌటే. పీళ్లకు చదుకున్నదా? రేవంత్ రిగ్ ఏందో ఎవరికైనా తెలుసా? నిజామాబాద్ ఆయనది పీకే రిగ్. రాజస్థాన్‌లో దొంగ రిగ్ పెట్టి దొరికిపోయిండు. ఇక్కడ ఆయన ఇప్పున్నడు. కీఎనరెడ్డేమో ఆయన గురించి చెబితే బాగుండదు. కుర్‌కురే పేపర్. నేను చాలాయంది తెచ్చుకున్న. ఈ పేపర్లలో

ఉద్యోగులు తిరగబడే రోజులు దగ్గరలోనే..

హైదరాబాద్ మార్చ్27(యాదార్థవాది) విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అర్హికెన్లు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం కేసీఆర్ కు బీజేపీ తెలంగాణ లీఫ్ బండి సంజయ్ లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 23వేల మందికి పైగా ఉన్న వీరి సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదంటూ లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్న బండి సంజయ్ .. ఎన్నిక ల్చయిలున్న ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. అర్హికుల్లు, విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగితే మొత్తం రాష్ట్ర పాలన యంత్రాంగమే కుప్పకూలుతుందని హెచ్చరించారు. 1999 నుంచి 2004 వరకు విద్యుత్ సంస్థల్లో నియమితులైన వారికి జీఓఎఫ్ సొకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అర్హికుల్లు సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లు న్యాయపరమైనవని అన్నారు. జీఓఎఫ్, పీఆర్సీ వంటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం లీఫ్ పర్యక్షంగా వ్యవహరిస్తోందని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి విస్మయాన్ని హాస్తుందన్నారు బండి సంజయ్. ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్హీ కార్మికులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలు ఇప్పటికీ పెండింగ్ లో నే ఉన్నాయి.. కొక్క పీఆర్ సీ గురించి ప్రభుత్వం కనీస స్పందించకపోవడం బేదన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లు, పీఆర్ సీ, జీపీఎఫ్ వంటి సమస్యల విషయంలో ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, అర్హిజన్లతో చర్చలు జరపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయపరమైన కోరికలు పరిష్కరించని పక్షంలో తెలంగాణ ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు.

పాండిచ్చేరిలో దారుణం బిజెపి నేత దారుణహత్య

పాండిచ్చేరి,మార్చ్27(యాదార్థవాది)పుదుచ్చేరిలోని విలియనూర్ లో దారుణం జరిగింది. సీనియర్ బీజేపీ దళిత రంగసాయి కుమారుడు సెంథిల్ కుమార్ (46)ను గుర్తి తెలియని వ్యక్తులు అతి దారుణంగా చంపేశారు. మంగళం నియోజక వర్గంలో ఆదివారం రాత్రి జరిగిన బీజేపీ మీటింగ్ లో పాల్గొన్న ఆయన.. విలియనూర్ కళ్లగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని ఓ బేకరీ షాపులో టీ తాగాడు. ఆ టైంలో 3 బైక్ ల పై వచ్చిన 9 మంది గుర్తితెలియని వ్యక్తులు మూసుగుల ధరించి సెంథిల్ కుమార్ పై దాడి చేశారు. మొదట అతనిపై బాంబు దాడి చేశారు. దాంతో కింగాను పడి పరిగెస్తన సెంథిల్ పై మరోసారి బాంబు పినిరు. దాంతో గాయాల్ పిందపడ్ సెంథిల్ ను చుట్టుముట్టిన ముఠా... కత్తులతో అతి కీరాతకంగా దాడి చేసి చంపేశారు. తర్వాత దాడి చేసిన ముటా బైక్ లపై అక్కడినుంచి పారిపోయింది. హత్య సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. హంతకులను పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృందాల ఏర్పాట్లి దర్యాప్త చేస్తున్నారు. బేకరీ షాపులో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించి.. ఆ ఆధారాల ద్వారా దర్యాప్త చేస్తున్నారు.

నమీబియా చీతా మృతి

హైదరాబాద్, మార్చ్ 28, (యాదార్థవాది) గతేడాది నమీబియా నుంచి భారత్ కు కి చీతాలను భారత్ కు తీసుకురాగా, మధ్యప్రదేశ్ లోని కునో అభయారణ్యంలో ప్రధాని మోదీ ఆ చీతాలను విడుదల చేశారు. అయితే, ఆ చీతాల్లో ఒకటి మరణించింది. దాని పేరు సాషా. కిడ్నీ వ్యాధితో ఈ చీతా మృతి చెందినట్టు అధికారులు వెల్లడించారు. భారత్ కు తీసుకు రాకముందే ఈ చీతాకు కిడ్నీ వ్యాధి చికిత్స అందించారని వివరించారు. భారత్ కు తీసుకువచ్చిన తర్వాత ఇబేవల ఇన్సెక్షన్ తీవ్రం కావడంతో మృతి చెందిందని తెలిపారు. భారత్ లో 1950 తర్వాత చీతాలు కనుమరుగయ్యాయి. జీవవైవిధ్యం కాపాడే ఉద్దేశంతో అఫ్రికా నుంచి భారత్ కు చీతాలను రప్పించారు. గతేడాది ఈ చీతాలు ప్రత్యేక విమానంలో భారత్ చేరుకున్నాయి

డీఎస్ మళ్లీ ట్విస్ట్

హైదరాబాద్ మార్చ్27(యాదార్థవాది)తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ తిహాంచి ట్విస్ట్ ఇచ్చారు. అదివారం కాంగ్రెస్ గాంధీ వేరిన డీఎస్ ఒక్కరోజు హఠాత్తుగడుపక ముందే చాప్టం పార్టీకి రాజీనామా చేసేశారు. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు డీఎస్ పంపారు. మరోవైపు ఆయన నకీమతి విజయలక్ష్మి కూడా మరో లేఖను విడుదల చేశారు. మొదట్నుంచీ కాంగ్రెస్ వాదిఅయిన డీఎస్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టీఆర్ఎస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు ధర్మపురి సంజయ్ టీఆర్ఎస్ తీర్థమే పుచ్చుకున్నారు. ధర్మపురి అరవింద్ మాత్రం మొదట్నుంచీ బీజేపీలోనే ఉంటూ వస్తున్నారు. ఇలా తండ్రి ఒక పార్టీలో కుమారుడు మరో పార్టీలో ఉంటూ వస్తున్నారు. ఇలా చాలా రోజులు డీఎస్ కుటుంబంలో చీరికల చిచ్చు నడుస్తోంది. ఆ మధ్య రెండు మూడేళ్ల క్రితం డీఎస్ పుగ్గిగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన,మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు. వాస్తవానికి డీఎస్ చాలా రోజులు కాంగ్రెస్‌లో చేరుకున్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. చివరికి డీఎస్ చేరికకు అధిష్టాన నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినా, ఆయన తనయుడు ధర్మపురి సంజయ్ చేరిక ప్రతిపాదనైన నిజామాబాద్ కాంగ్రెస్ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో డీఎస్ చేరిక వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల ఆసారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్న డీఎస్. గాంధీభవన్‌కు వీల్ చెయిర్‌లోనే వచ్చారు. తన కుమారుడు సంజయ్ రాజీనామ భవిష్యత్తు, తన ఎదుగుదలకు దోహదపడిన కాంగ్రెస్ లోనే చివరి వరకు కొనసాగాలన్న ఆకాంక్షతో పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో అదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతే పార్టీలో చేరిన కొన్ని గంటల వ్యవధిలోనే తాను రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. దీంతో 24 గంటల్లోనే ఏం జరిగిందో అని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద హాట్ టాపిక్ నడుస్తోంది. అయితే తన కుమారుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరిన సందర్భంగా, అశీస్సులు అందజేయడా నికి గాంధీ భవన్‌కు వెళ్లిన నాకు కందువా కప్పి, నేను కూడా మళ్లీ పార్టీలో చేరినట్లుగా మీడియాలో ప్రచారం చేయడం జరిగింది. నేను ఎప్పటికీ కాంగ్రెస్ వాదినే కానీ, ప్రస్తుతం నా వయసు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండదలచుకున్నాను. పార్టీలో నా చేరికకూ, నా కుమారుడు సంజయ్ రీకికీకు ముడిపెట్టరని భావిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, సంప్రదాయాలు, ప్రజామోదం మేరకే పార్టీ లీకిక్ష కొనసాగిస్తుందని భరుసుకుంటున్న విషయం మనకు తెలియనిది కాదు. ఆరోగ్య రీత్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న వివాదాల్లోకి లాగొద్దని విజ్ఞప్తి చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో నేను మళ్లీ చేరినని భావిస్తూ ఈ లేఖను నా రాజీనామాగా భావించి, ఆమోదించవల్సిందిగా కోరుకుంటున్నాను' అని డీఎస్ తన లేఖలో రాసుకొచ్చారు. 'ఇగో డీఎస్ రాజీనామా! ఇది రాజకీయులు చేసే నమయం కాదు.. ఆయన్ను పార్టీలో చేర్చుకునే పద్ధతి కూడా ఇది కాదు. ఆయనకు బైపాస్ సర్జరీ వచ్చి, పక్షవాతం కూడా వచ్చింది. దయచేసి మీ రాజకీయాలకు ఆయన్ను వాడుకోవద్దు. మీరు నిన్న పెట్టిన ఖతికి ఆయనకు రాత్రి పిట్స్ కూడా వచ్చింది. కాంగ్రెస్ నాశన చేశాలు జోరిరెవు దండుపెడుతున్నా. ఇంకోసారి ఇటువైపు రాకండి. ఈ వయసులో ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను ప్రశాంతంగా బతకనీయండి' అని డీఎస్ సతీమణి కాస్త ఘాటుగానే లేఖ విడుదల చేశారు. లేఖతో పాటు అట డీఎస్.. ఇటు విజయలక్ష్మి పీడియోలు కూడా రిలీజ్ చేశారు. మొత్తానికి చూస్తే, 24 గంటల వ్యవధిలోనే డీఎస్ కుటుంబంలో ఏం జరిగిందో తెలియట్లేదు కానీ, నడనిగా ఆయన రాజీనామా మాత్ర తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చే జరుగుతోంది. కాగా.. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటాలని డీఎస్ నిర్ణయించుకున్నట్లు దీన్ని బట్టి చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మాజీ ఎంపీ డీ. శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరికపై ఆయన కుటుంబంలో చిచ్చు రేగినట్లు తెలుస్తోంది. ఆదివారం కాంగ్రెస్‌లో చేరిన డీ శ్రీనివాస్, ఆయన కుమారుడు సంజయ్ చేరారు. అయితే సోమవారం డీఎస్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను రాస్తున్న వీడియోను విడుదల చేశారు.

సీఎం జగన్‌కు లోకేశ్ లేఖ

అమరావతి,మార్చ్27(యాదార్థవాది) పీలేరు భూఆక్రమాలపై సీబీఐ లేదా ఏసీబీ దర్యాప్త జరపాలని టీడీపీ యువనేత నారా లోకేశ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూ మాఫియాపై చర్యలు తీసుకోకపోగా సహకరిస్తుందని విస్మయం కలిగిస్తోందన్నారు .ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి లోకేష్ లేఖ రాశారు. పీలేరులో భూ ఆక్రమాలపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని లేఖలో స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలపై రెవెన్యూ సీబీఐ లేదా సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. భూ ఆక్రమణలు నిగ్గుతేస్తూ గతంలో కలెక్టర్ రూపొందించిన నివేదికను తన లేఖకు జత చేశారు. పీలేరు ఎమ్మెల్యే ఆసనగళలో కోనసాగు విచారణ జరిపించే దమ్ముందా అంటూ లోకేష్ ధ్రాంలెంజ్ చేశారు. రాష్ట్రంలో భూమాఫియాకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తోందని లేఖలో రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా పీలేరులో ఉన్న ఈ భూ మాఫియా ఏ అవకాశమూ వదలకుండా దోచుకుంటోందని ఆరోపించారు. పీలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లోనే 601.37 ఎకరాల భూమిని ఈ భూమాఫియా దోచుకుందని ఆరోపించారు. తెలుగుదేశం పోరాటంతో చిత్తూరు కలెక్టర్ పీలేరులోని టీడీపీ భూములు, ప్రభుత్వ భూముల అక్రమ కట్టాపై 2021లోనే విచారణ చేయించారని తెలిపారు. మొత్తం 601.37 ఎకరాలు అక్రమణలకు గురైనట్లు మదనపల్లి సబ్ కలెక్టర్ నవీన్ కుమార్ నివేదిక సమర్పించారన్నారు. సంబంధిత అధికారుపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ తన నివేదికలో సిఫారసు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా సబ్ కలెక్టర్ నివేదిక ఆధారంగా పీలేరులోని భూములు, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అధికారులను భూమాఫియా పట్ల ఉదాసీనంగా ఉండటం అశ్చర్యం కలిగిస్తోందన్నారు. పీలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో భూ కబ్జాకు పాల్పడిన ల్యాండ్ మాఫియా పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. అధికార వైసిపి నేతలకు భూ మాఫియాతో ప్రమేయం ఉన్నందుకే చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయని ఆరోపించారు. పీలేరులోని భూ కుంభకోణం పై చుట్టుముట్టిన ముఠా... కత్తులతో ఆది కీరాతకంగా దాడి చేసి చంపేశారు. తర్వాత దాడి చేసిన ముటా బైక్ లపై అక్కడినుంచి పారిపోయింది. హత్య సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. హంతకులను పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృందాల ఏర్పాట్లి దర్యాప్త చేస్తున్నారు. బేకరీ షాపులో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించి.. ఆ ఆధారాల ద్వారా దర్యాప్త చేస్తున్నారు.

లేఖలో లోకేశ్ పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గతంలో తానుపస్తావించిన భూ కుంభకోణంపై సిబిఐ లేదా సిబిఐ విచారణను పార్టాలు చేయడంలో వైసిపి నేతృత్వంలోని ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందని లోకేష్ ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనాల కంటే స్వప్ర యోజనాలే ప్రాధాన్యం ఇస్తూ భూ మాఫియాను రక్షించడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోందని లోకేష్ పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడిన వీడియోలను లోకేష్ తన లేఖతో పాటు జత చేసి సిఎం జగన్‌కు పంపారు.

బాగ్ అంబర్ పేట్, మార్చ్ 27 (యుదార్థవాది): బాగ్ అంబర్ పేట డివిజన్ రహమ్ నగర్ బస్తీలో 15 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్ రెడ్డితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వర్షం వచ్చినప్పుడు నీరు నవ్వంగా పోయేలా నిర్మాణం ఉండాలని సూచించారు. అదే విధంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

గోకవరం, మార్చ్ 27 (యుదార్థవాది): గోకవరం మండలం గుమ్మలదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఉషారాణి, విద్యా కమిటీ చైర్మన్ పి. చిన్ని వెంకట్రాజు ఆధ్వర్యంలో 9 ,10,వ తరగతి విద్యార్థుల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ యొక్క వార్షికోత్సవంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ తదితరులు మాట్లాడుతూ అందరు విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు,పాఠశాలకు, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 12 వేల రూపాయలతో పాఠశాలకు జిరాక్స్ మిషన్ బహుకరించారని హెచ్ఎం తెలియజేశారు.

లాభాల బాటలో కోరుకొండ సాసైటీ

కోరుకొండ, మార్చ్ 27 (యుదార్థవాది): కోరుకొండ సొసైటీ మహాజన సభ సోమవారం చైర్మన్ర్ర మారెళ్ల నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సొసైటీ మహాజన సభలో సొసైటీ సీఈఓ సుధాకర్ వర్మ మాట్లాడుతూ సొసైటీ 50 కోట్ల టర్నోవర్‌తో నడుస్తుందని,21-22 ఆర్థిక సంవత్సరంలో కోరుకొండ సొసైటీ 63 లక్షల రూపాయలు లాభాలతో నడుస్తుంది అన్నారు. వచ్చిన లాభాలలో 35 లక్షలు తుదరలోనే రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రుణాలు సక్రమంగా చెల్లించి రైతులు సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యనిర్వహణ అధికారి సుధాకర్ వర్మ, సిబ్బంది వీరయ్య దొర, ఆకుల వెంకటరమణ ,తిల్లి సూర్యచంద్రరు, గుగ్గిలం రవి, రైతులు గరగ శ్రీధర్ బాబు, వీరల సూరిబాబు ఆళ్ల పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

గోకవరం, మార్చ్ 27 (యుదార్థవాది) పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం గోకవరం సెంటర్ ఐసు లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై (మినుములు) అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా రాణి మాట్లాడుతూ,2023వ సంవత్సరం చిరుధాన్యాల సంవత్సరంగా పరిగణించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మెనూలో (మినుములు) ఉండేటట్లు చూసుకోవాలన్నారు. అదేవిధంగా అకుకూరలలో కాలువ్యం ఐరన్ పుష్కలంగా ఉంటుందని ప్రతిరోజు అకుకూరలు పండ్లు ఉండేలా చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా రాణి, ఎం.ఎల్ హెచ్ పి అనూష, ఎఎన్ఎం నాగలక్ష్మి, సచివాలయ గ్రామ పోలీస్‌సంరక్షణ, అంగన్వాడి వర్కర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

రేపు పెన్షనర్స్ భవనం ప్రారంభం

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్

తిరువతి, మార్చ్ 27 (యుదార్థవాది) స్థానిక బాలాజీ కాలనీ, ఎల్ఐసి బిల్డింగ్, హౌసింగ్ బోర్డ్ ఆఫీస్ ప్రక్కన తాము నిర్మించుకున్న నూతన భవనాన్ని, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా 29వ తేదిన కాకుండా ఇదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు సమయమును మార్చు చేసినట్లు ప్రతి ఒక్కరు దీనిని గమనించి, హాజరు కావాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్లో మీడియా ముందు ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డితో పాటు ఎంపీ గురుమూర్తి మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ ముద్ర నారాయణ తదితరులు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమానికి సభాలంలో తమ సభ్యులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కార్యవర్గం మార్నింద రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి, మార్చ్ 27 (యుదార్థవాది): సదన్ కార్డియాక్ అరెస్ట్ కు సిపిఆర్ టెస్టు అయిపోదామని, సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ఏర్పాటు చేసిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడేవి కాలంలో సడెన్ కార్డియాక్ అరెస్టులు (ఎస్.సి.ఎ), హార్ట్ స్ట్రోక్లు అధికంగా పెరుగుతున్నాయని, కళ్లముందే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలను చూస్తున్నామని తెలిపారు. చిన్న వయసులో ప్రాణాలుకోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుమయం, సందర్భం, వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరికైనా సడన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఆ సమయంలో సి పి ఆర్ చేయగలిగితే ప్రాణాలు రక్షించే అవకాశం 50 శాతం ఉట్టుందని మెరుగవుతాయని మంత్రి తెలిపారు.కుటుంభంలో ప్రాణంపోస్తాని తగ్గించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఆర్ పై అవగాహన కల్పించాలని, శిక్షణ ఇప్పించాలని నిర్ణయించారని తెలిపారు. ప్రతి ఒక్కరు సడెన్ కార్డియాక్ అరెస్ట్, హార్ట్ అటాక్ రెండింటికీ తేడా తెలుసు కోవాలన్నారు. మనిషి సడెన్ గా షాక్ కు,వత్తిడికి లోనైనవుడు సడెన్ కార్డియాక్ అరెస్ట్ అవుతుందని, అప్పటికప్పుడే మనిషి కుప్పకూలిపోవు ఆస్పా ఆగిపోతుందని వైద్య నివుణులు తెలుపుతున్నారని, ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా శ్వుతిని ఊదుతూ ఉండించడం వల్ల గుండె , ఊపిరితిత్తులు తిరిగి పని చేసి మనిషి బ్రతుకు తారని,దీన్నే సీపీఆర్ అంటారని మంత్రి తెలిపారు.అయిన్పటికీ కొన్ని సార్లు గుండె స్పందించనట్లైతే, ఆ సమయంలో ఆటోమేటిక్ ఎక్స్ టర్నల్ డెఫిబ్రిలేటర్స్ (ఏఈడీ) అనే వైద్య పరికరం ద్వారా ఛాతి నుంచి గుండెకు స్వల్ప మోతాదులో ఎలక్ట్రిక్ షాక్ ఇవ్వడం ద్వారా గుండె తిరిగి పని చేసేలా చేయడం సాధ్యమవుతుందంటారు. జిమ్ చేస్తూ, పనులు చేస్తూ, డ్యాన్స్ చేస్తూ, నడుస్తూ కొంత మంది అకస్మాత్తుగా పడిపోవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి వీడియోలు జడేవల సోషల్ మీడియాలో, టీవీల్లో చూస్తున్నామని, దేశంలో ప్రతి రోజు దాదాపు 4వేల మంది, సంవత్సరానికి 15 లక్షల మంది సడెన్ కార్డియాక్ అరెస్ట్ కు గురవుతున్నారని, ఇందులో 90శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు మంత్రి తెలిపారు. సిపిఆర్ పై అవగాహన ఉండి సిపి ఆర్ చేసినట్లయితే కనీసం 50 శాతం మందిని రక్షించవచ్చన్నారు. ప్రాణాపాయంలో ఉన్న వారికి సీపీఆర్ చేసేందుకు చదువు , మెడికల్ పరిజ్ఞానం అవసరం లేదని, సిపి ఆర్ పై అవగాహన ఉంటే, ఎవరైనా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చున్నారు. సీపీఆర్ శిక్షణతో సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయిన సంఘటనలలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటనలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. జిల్లాలోని పారామెడికల్ సిబ్బందితో పాటు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పోలీసు, కమ్యూనిటీ వాలంటీర్లు, ఉద్యోగులు, రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ల ప్రతినిధులు, సిబ్బంది, కమర్షియల్ కాంప్లెక్స్ వర్కర్లు ఇలా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులకు సిపిఆర్ మీద శిక్షణ ఇవ్వడంజరుగుతుందని తెలిపారు.ఇందుకు గాను 108 సిబ్బందికి శిక్షణ ఇవ్వానుని, ప్రతి జిల్లాకు ఐదుగురు మాస్టర్ ట్రైనర్లను ఏర్పాటు చేశామని,వారి ద్వారా జిల్లాల్లో గ్రామ గ్రామాన,వురపౌరులెక్కడ అపాస్ట్రొఫల్స్, కాలనీలలో శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ ప్రణాళికను చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1200 ఏఈడి మిషన్లు రూ.15 కోట్లతో కొనుగోలు చేసి అన్ని పిహెచ్సిలు, యూపిహెచ్సిలు, బస్తీ దవాఖానల్లోఅందుబాటులోకితీసుకురానున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అపస్మారిత్వ, మూర్ఛ, జనాలు ఎక్కువగా ఉండే నిర్మాణాల్లో, వంద మందికి పైగా ఉద్యోగులు పనిచేసే అన్ని కర్మాగారాలలో ఇ ఇ డి మిషన్లను పి ఆర్ శిక్షణ తప్పని సరి ఉండాలన్న నిబంధనలను తీసుకురానున్నట్లు తెలిపారు.జన సమర్థం ఉన్న ప్రతి వోట ఏ ఈ డి మిషన్ అందుబాటులో పెట్టనున్నట్లు తెలిపారు.అన్ని శాఖలలో ఉద్యోగులు శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని, సమావేశాలు జరిగినప్పుడు సి పి ఆర్ పై అవగాహనకల్పించాలన్నారు. ప్రజల్లో సిపిఆర్ పై అవగాహన కల్పించే విధంగా, సి పి ఆర్ తో ప్రాణాలు కాపాడినట్టి సంఘటనల కథనాలు ప్రచురించాలని, జర్నలిస్టులు ఇందులో భాగస్వాములు కావాలని కోరారు.ప్రజా ప్రతినిధులకు, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సిపిఆర్ పై శిక్షణ కల్పించాలని కలెక్టర్ కు సూచించారు.అనంతరం సిపిఆర్ శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు. మిమ్మట వివిధ శాఖల ఉద్యోగులకు సిపిఆర్ పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, జీహాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, వరంగల ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి, రాష్ట్ర వేసేవ అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అడుగడుగునా సన్మానం

- **దేవస్థాన ఎన్నికల్లో త్రిశూలం విజయం**
- **ఆరుకు ఆరు పదవులు కైవసం**
- **అధ్యక్షుడిగా వై.శంకర్ గౌడ్ ఎన్నిక**

జాగ్ అంబర్ పేట్, మార్చ్ 27 (యుదార్థవాది): అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ఎన్నికల్లో వై.శంకర్ గౌడ్ ప్యానల్ ఆరుకు ఆరు పదవులను కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించింది. ఆదివారం జరిగిన దేవస్థాన సేవా సమితి ఎన్నికలలో యాదగిరి శంకర్ గౌడ్, మెరె శ్రీకాంతులు ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ప్యానెళ్ల మధ్య త్రిముఖ పోటీ జరిగింది.ఈ ఎన్నికల్లో సభ్యుల త్రిశూలం గుర్తును బలపరచడంతో శంకర్ గౌడ్ ప్యానల్ ఆరు కు ఆరు పదవులను క్లీన్ స్వీప్ చేసింది.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన వై శంకర్ గౌడ్‌కు 305 ఓట్లు రాగా శ్రీకాంతులు సుధాకర్‌కు188, శ్రీనివాస్ ముదిరాజ్‌కు 128ఓట్లు వచ్చాయి. దీంతో శంకర్ గౌడ్ 117 మెజార్టీతో అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నారు. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన రంగంవల్లి రాజుకు 307 ఓట్లు రాగా కృష్ణారెడ్డికి 195, బింది మోహన్ గౌడ్ కు 120 ఓట్లు వచ్చాయి. దీంతో 112 ఓట్ల మెజార్టీతో రంగంవల్లి రాజు విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన బింది మల్లికార్జున్ గౌడ్‌కు 253 ఓట్లు రాగా, పంజాల శేఖర్ గౌడ్ 221, చంద్రశేఖర్‌కు 146ఓట్లు వచ్చాయి. దీంతో బింది మల్లికార్జున్ గౌడ్ 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శి పదవికి పోటీ చేసిన చెంగల సుధాకర్‌కు 363 ఓట్లు రాగా, కమిటీ చేవ్ కు 134, శ్రీధర్ రెడ్డికి 128 ఓట్లు వచ్చాయి. దీంతో చెంగల సుధాకర్ 229 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా పోటీ చేసిన దోసకొండ కిషోర్ కు 314 ఓట్లు రాగా, అచ్చిని రమేష్ కు 181, సంతోష్ ఠాకరి 128ఓట్లు వచ్చాయి. దీంతో దోసకొండ కిషోర్ 133 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక కోశాధికారి పదవికి పోటీ చేసిన గద్దల శ్రీధర్ గౌడ్ కు 346 ఓట్లు రాగా, మహేందర్ రెడ్డికి 192, అశోక్ కు 88 ఓట్లు వచ్చాయి.ఈ ఎన్నికల్లో గద్దల శ్రీధర్ గౌడ్ 154 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం శంకర్ గౌడ్ ప్యానల్ సభ్యులు అంబర్ పేట పురవీధులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు కుచ్చల గంటి దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదానీ ఆస్తులు పెంచుతున్న మోడీ

మధిర నియోజవర్గం బోనకల్ మండలంలోకి ప్రవేశించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఏప్రిల్ 7వతేది నుండి గ్రామాల్లోని ప్రజల సమస్యలను, ఇబ్బందులను గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి సమీకరించాలన్నారు.ఇల్లు లేని వారు,ఇంటి స్థలాలు కొనాల్సినవారు లక్ష రుణమాఫీ అర్హులైన రైతులు, నిరుద్యోగ భృతికి అర్హులైన యువకులు తదితర అంశాల ప్రాతిపదికన గుర్తించి యాత్రలో వస్తున్న నాయకత్వానికి తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.గత ఆరు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, అధికారులు తక్షణమే స్పందించి వారి జీతాలను విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,కొండపర్తి గోవిందరావు జెజవాడ రమబాబు ఏపూరి రమీంద్రబాబు బోనకల్, చింతకాని మధిర మండల కార్యవర్గులు యంగల ఆనందరావు, పాపలూరి మల్లికార్జున్ ఊట్ల కొండలరావు జిల్లా సమితి సభ్యులు తూమ రోషన్ కుమార్ పెరుమాళ్లపల్లి ప్రకాశ్ రావు, కూచిపూడి రవి అబ్బూరి మహేశ్, దూసరి గోపాలరావు, మడుపల్లి లక్ష్మణ్, మండల నాయకులు కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకిన పవన్, నియోజకవర్గ ఏఐఎన్ఎఫ్ నాయకులు యంగల ఉజ్జల చరణ్ యంగల రాజేష్ జక్కుల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

తిరుపతి, మార్చ్ 27 (యుదార్థవాది) తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 9వ వార్డ్ మాజీ దివిజన్ ప్రెసిడెంట్ సాతికి సంతాపంతెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నిక విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క రాష్ట్ర జిల్లా నగర మహిళా విభాగ్ క్లస్టర్ ఇంచార్జ్ లకు అభినందనలు. తెలపడమైనది. ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి పంచమర్తి అనురాధకి శుభాకాంక్షలు తెలిపారు. 29వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిరుపతి ముఖ్య నాయకులు, పార్టీ క్యాడర్ అందరూ ఆహ్వనం మేరకు అందరూ తప్పక హాజరు కావలెను. జనరల్ ఎమ్మెల్యే ఓటర్ వెరిఫికేషన్ జాబితా పరిశీలనలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఓటర్ హోస్ మ్యాపింగ్ ఏప్రిల్ 15 వ తేదీ లోపు పూర్తి చేయాలని నిర్ణయం. తీసుకోవడం జరిగినది. బాదుడే బాదుడు కార్యక్రమం మిగిలిన వార్డ్ లలొ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంచార్జి సుగుణమ్మ, రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఆర్ ని మునికృష్ణ, బుద్ధిలేక రమణ ,శ్రీధర్ వర్మ , పూతా విజయ్ కుమార్ తిరుపతి నమన్వయ కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు.

రాజ్యాధికారం దిశగా బీసీల అడుగులు
సంఘం బలోపేతంలో భాగంగా నేతల నియామకం
తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్

తిరుపతి, మార్చ్ 27 (యుదార్థవాది) ఏపీలో బీసీలకు రాజ్యాధికారం సాధించుకునే దిశగా అంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పరిధిలో గ్రామ మండల నియోజకవర్గ జిల్లాల వారీగా నేతలను, సభ్యులను నియమిస్తున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ వెల్లడించారు. సంఘం బలోపేతంలో భాగంగా సోమవారం స్థానిక హోటల్లో నాగరాజు అధ్వర్యంలో గ్రామ మండల నియోజకవర్గ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా శకీరీషను తిరుపతి జిల్లా కోశాధికారిగా మల్ల నాగేంద్ర ను తిరుపతి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నెల్లేపల్లి యశోదనుతిరుపతిరూరల్‌మండలం మహిళా అధ్యక్షురాలుగా చౌదపల్లి భూమపేళ్లనురిరురూరల్ మండలం ఉపాధ్యక్షురిగా ఈ శాంతి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా అధ్యక్షులను నియమించి సంఘం బలోపేతానికి నిరంతర కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మహిళా అధ్యక్షులు జిల్లా వారీగా కమిటీలను నియమించి2024లోపీటీలుపాఱ్యాదికాలాన్ని సాధించుకునే దిశగా అడుగులు వేయనున్నట్లు చెప్పారు. నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ సంఘ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రాష్ట్రంలోని బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సోమశేఖర్ ఆచారి జిల్లా ఉపాధ్యక్షులు మధు ఆచారి ఆయచంద్ర గౌడ్, సంఘం నేతలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ అనర్హతపై నిరసన సెగలు
గుడి సెంటర్లో నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం
నిరసన కార్యక్రమానికి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

కురవి, మార్చ్ 27 (యుదార్థవాది) : కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వ రద్దు పై నిరసిస్తూ కురవి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీపట్లదుర్భావ్యములోచనలతో కొనసాగుతుందని, రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్న వైఖరితో ప్రజాబలం చూసి బిజెపి పార్టీ కుట్రలు పన్నుతున్నారనివిమర్శించారు. తమనాయకుడు రాహుల్ గాంధీ పై ఈ విధంగా వ్యవహరించడాన్ని దేశవ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులు ఏకతాటిపై వచ్చి బిజెపి పార్టీని ఒంటరిని చేశారని ఇప్పినాబుద్ధిచెప్పుకునిదక్షిణమేనభవ్యత్వ రద్దు ఉపసంహారించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దేశసంపదనుఆదాని, అంబానీ కంపెనీలకు సంపదనంత తరలిరించారని ఆయన ఆరోపణ చేశారు ఈ సందర్భంగా మోదీ దిష్టిబొమ్మను దానం చేస్తూ నిరసన తెలిపారు. బిజెపి పార్టీ ఒంటెద్దు పోకడ దేశానికిఅంతమందిదిదాదని ఆయన దుయ్యబట్టారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. కాగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో మోదీ దిష్టిబొమ్మలు దహనం చేస్తూ నిరసన తెలిపారు.

నల్లకుంట పిఎస్ లో..
శాంతి సంఘం సమావేశం

నల్లకుంట, మార్చ్ 27(యుదార్థవాది) : రాబోవు రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నల్లకుంట ఇన్స్పెక్టర్ మొగిలిచర్ల రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నల్లకుంట పోలీస్ స్టేషన్ లో శాంతి సంఘం సమావేశంజరిగింది. ఈ సందర్భంగా నల్లకుంట ఇన్స్పెక్టర్ మొగిలిచర్ల రవి శాంతి సంఘం సభ్యులకు పలు సూచనలు చేశారు. రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలుజరుగకుండా శాంతి సంఘం సభ్యులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నల్లకుంట పోలీస్టేషన్ఇన్స్పెక్టర్లు రామదేవి, కాశయ్య,ఆప శంకర్ శాంతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్, మార్చి 27 (యుగార్షవాణి) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉప్పల్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత పంపిణీ చేయడం జరిగింది, సుమారు 88 వివిధ డివిజన్లకు సంబంధించిన చెక్కులను ఎమ్మార్వో గౌతం కుమార్, ఆయా డివిజన్ కార్పొరేటర్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ లు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సహాయనిధి పేదలకు వరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి పెద్దన్నల కేసీఆర్ లక్ష 116 రూపాయలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రూపకంగా ఇవ్వడం చాలా సంతోషమని, భారత చేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం మరి దాన్ని నిష్ణక్షపాతంగా ప్రతి ఒక్కరికి అందేలా చూడడం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గొప్పతనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, బందారు శ్రీవాణి , బి ఆర్ ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గద్దల రవి, గరికే సుధాకర్, డివిజన్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మత్కం రెడ్డి, మస్తాన్, కిరణ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ నిఖిలి డిప్యూటీ తాసిల్దార్ , ఫీల్డ్ అసిస్టెంట్ సుధ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి చికిత్సకు మంత్రి భరోసా

మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసిన బందారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్ మార్చి 27 (యుగార్షవాణి) ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్ పరిధి కాలనీకి చెందిన సాయికుమార్ సునీత దంపతుల కుమారుడు చేతన్ (5) సంవత్సరాలు కాళ్లకు సంబంధించిన ఆపరేషన్ కోసం ఎన్ని ఆసుపత్రులు తిరిగిన ఫలితం లేకపోవడంతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బందారి లక్ష్మారెడ్డిని సంప్రదించగా ఆయన వెంటనే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ని కలిసి కాళ్ళ ఆపరేషన్ చేపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించారు. ఆపరేషన్ చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చేతన్ తల్లిదండ్రులు సునీత సాయికుమార్, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బందారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆకాంక్ష ట్రస్ట్ ఐదవ వార్షికోత్సవం

రవీంద్రభారతి మార్చి 27 (యుగార్షవాణి) తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఐదవ వార్షికోత్సవ వేడుకలను శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సినీ నటుడు డా.సుమన్ కు సన్మానం చేశారు.సుమన్ మాట్లాడుతూ తన జీవితం సినిమాకే అంకితమని,ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. అలాగే మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ రంగాలలోని మహిళలకు శ్రీ ధాత్రి పురస్కారాలను అందచేశారు.పురస్కారాలు అందుకున్నవారిలో రోజా,సినీత అల్లాడి,అనూష,హెచ్.దేవిక సోమయాజులు వున్నారు.ముఖ్య అతిథి డా. రమణ చారి మాట్లాడుతూ అన్నమయ్య,వేంకటేశ్వరుడు సుమనేసని,అతను రీల్ హీరోనే కాదు రియల్ హీరో అని అన్నారు. ఒక సంస్థను నిరాటంకగా బతేట్ట ఒక మహా నదవరం అంత సులువైన విషయం కాదని,సుమాజానికి తనవంతుగా ఏదైనా చేయాలనే తపనతో పట్టుదలగా శ్రీ ఆకాంక్షను నడుపుతున్నారని అభినందించారు.ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా.అనంత లక్ష్మీ అద్భుత ప్రసంగిస నభలో రేవతి ప్రసాద్,నమా వాణి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొంత సేపు సంగీత విభావరి.హాస్య వల్లరి ప్రేక్షకులని ఆకట్టుకుంది.ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పావని సంధ్యారాణి ,బుర్ర మోహన కృష్ణ ,రమణి పాల్గొన్నారు.

జగ్జివన్ రామ్ జయంతికి ఏర్పాట్లు

రాజేంద్రనగర్ మార్చి 27 (యుగార్షవాణి) బాబు జగ్జివన్ రామ్ జయంతి ఏప్రిల్ ఐదవ తేదీన జరిగే జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అస్సేన పత్రిక బ్రోచర్ ఆవిష్కరణ చేశారు.ఆరాంఘర్ కూడలిలో బాబు జగ్జివన్ రామ్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్ట అనంతరం మొదటి జయంతిని కనివిని ఎరుగని రీతిలో వేడుకను పండుగలా జరిపాలని అధుకు అన్ని సదుపాయాలు సర్కిల్ కమిషన్ జగన్ కార్యనిర్వాహక ఇంజనీర్ నరేందర్ గౌడ్ లతో సమన్వయం చేసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం ఉన్న వెంటనే తనతో చర్చించాలని సేర్మొనరు జరిగింరని జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పలుగచెరువు మహేష్ చెప్పారు.బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కర్లన్, జిల్లా పరిషద్ చైర్మన్ కనుమల్ల విజయ, మాన కొండూర్, చొప్పదండి శాసనసభ్యులు రసమయి బాల కిషన్, నుంకే రవిశంకర్, సుడా చైర్మన్ జ.వి.రామకృష్ణ రావు,అదనపు కలెక్టర్లు జి.వి. శ్యామప్రసాద్ లాల్ గరిమా అగర్వాల్ జెడ్పి సీఈఓ ప్రియాంక, బ్లైన కలెక్టరు లెనిన్ వాత్సల్ టోప్పో, డి పి ఓ వీరబుచ్చయ్య, డి ఆర్ డి ఓ శ్రీలత రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, డీ దుబ్బు ఓ సవిత, ఎంపీపీలు జడ్పీటీసిలు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



మహబూబాబాద్ మార్చి 27 (యుగార్షవాణి) ప్రజావాణి లో ప్రజలు ధరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని పెండింగ్ లేకుండా చూసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన గ్రీవెన్స్ లో ట్రైని కలెక్టర్ వింకేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ తో కలిసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన నూరి సతిత తమ గ్రామ పరిధి లోని సర్వే నెం.273/A2 లో గల మాకు ఉన్న 4 ఎకరాల భూమిలో 1.20 ఎకరాలు గ్రీన్ ఫీల్డ్ హైవే లో కోల్పోతుందని కాని దానికి సంబంధించిన అధికారులు మా పేరు లేనందున తమకు నష్టం జరుగుతుందని మా భూమిని సర్వే చేసి నష్టపోయిన మా భూమికి పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. గుదూరు మండలం అయితాపూ ఫురం గ్రామానికి చెందిన తాళ్ల ఉపేందర్ జిల్లాలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకం చేపట్టే థియేటర్ అసిస్టెంట్ పోస్టు కోసం నోటిఫికేషన్ లో తెలిపిన విధంగా ప్రకారం ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేట్ తో పాటు ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ సర్టిఫికేట్ కోర్సు కలిగిన వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. దొర్నకల్ మండలం చిలుకోదు గ్రామానికి చెందిన నూకల ఉపేందర్ తనకున్న 13 ఎకరాల భూమికి యాసంగికి సంబంధించిన ప్రభుత్వం అందజేసే రైతు బంధు రాలేదని సమస్య పరిష్కారించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ అభిషా మాట్లాడుతూ మున్సిపాలిటీ లో పాపెట్ టాక్స్ ఏరియర్స్, ఉన్నాయని వెంటనే వాటిని అధికారులు కలెక్ట్ చేయాలన్నారు. అలాగే మేవు కాలం దృష్ట్యా నీటి సమస్య రాకుండా యాక్షన్ ప్లాన్ తో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని, జిల్లాలోని హాస్టళ్లలో నీటి సమస్య లేకుండా అధికారులు సంబంధిత వార్డెన్లతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా నేమిలో పంచాయతీ అవార్డులలో మన జిల్లాలోని 27 గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడానికి కృషి చేసిన ప్రత్యేక అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ల వారీగా అధికారులు తమ ఛాన్స్ లో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని, పూర్తి కాని కారణాన్ని ధరఖాస్తు దారునికి తెలపాలని అన్నారు. ప్రజావాణిలో 132 ధరఖాస్తులు వచ్చాయి అధికారులు వెల్లడించారు.

వీధి కుక్కల స్వైర విహారం

గ్రామ సింహాలే ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారిన వైనం

నరసింహులపేట మార్చి 27 (యుగార్షవాణి) గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి విశ్వాసానికి మారుపేరుగా నిలిచి తునకలు దాడులకు తెగబడుతున్నాయి మండలంలలో దంతాలపల్లి,నరసింహుల పేట చిన్న గూడూర్ మండల వ్యాప్తంగా పంచాయతీలోని ప్రతి గ్రామంలో సుమారు 20 నుంచి 25వైగా వీధి కుక్కలు ఉన్నాయి. గ్రామాలలో స్వేచ్ఛగా గుంపులుగా స్వైర విహారం చేస్తూ కనపడిన వృద్ధులు చిన్నారులు మహిళల్లు దాడులకు తెగబడుతున్నాయి. వీధి కుక్కల దాడులు రోజు రోజుకు పెరుగుతుండడంతో చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డు వెంబడి నడవాలంటే జంకుతున్నారు. రాత్రి వేళలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులకు వాహనదారులకు దడ పుట్టిస్తున్నాయి వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చుతున్న అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా కనీసం కుక్కలను కట్టడి చేయకపోవడం విడ్డూరం అని మండల ప్రజలు రిమాండ్ చేస్తున్నారు. అరుబయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి. తీవ్రంగా కుక్కల దాడిలో గాయాల పాలైన ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు స్పందించి మెరుగైన చికిత్సను అందించారు. వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తూ చిన్నారులు పెద్దలు అనే తేడా లేకుండా వారిపై విచక్షణారహితంగా దొరికిన చోట్ల భయంకరంగా దాడి చేసి తీవ్రంగా గాయ పరుస్తున్నాయి. ఇటీవల కాలంలో నిత్యం కుక్క కాటు బాధితులు అనేకమంది ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు ప్రాణ సంకటంగా మారిన కుక్క కాటులో కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చే పరిస్థితికి అద్దం పడుతుంది. నరసింహుల పేట మండల కేంద్రంలో గత 20 రోజుల వ్యవధిలో గొర్ల మందపై కూడా కుక్కల దాడి చేసి సుమారు 25 గొర్లను కొరికి చంపి నట్లు యాదవులు తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు తరువాత పట్టించుకోవడం లేదు ఇదే విధంగా కొన సాగితే చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లే. ప్రజా ప్రతినిధులు అధికారులు దాడులు చేస్తున్న కుక్కలపై ఇప్పటికైనా స్పందించకుండా నిర్దక్ష్యంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

చిట్కుల్ లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

దేవాలయ నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ
దేవాలయ అభివృద్ధికి 6.5 లక్షల విరాళం
జిల్లాఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు మార్చి 27 (యుగార్షవాణి) పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామపంచాయితీ పరిధి నస పేజ్ -2 లో శ్రీ దేవాలయ నిర్మాణానికి 6.5 లక్షలను నీలం మధు ముదిరాజ్ విరాళంగా అందించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ అభయానిన్ని విజయాన్ని అందించే అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంలో తాను భాగస్వామ్యం అవ్వడం ఆనందంగా ఉందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.ఎల్లమ్మ అందరినీ సుఖసంతోషాలతో చూడాలి స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన చెప్పారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని చేపట్టే ప్రజలకు అండ బాటులో ఉండేలా స్వామి ఆశీర్వదించాలని కోరామన్నారు.ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీరామనవమికి భారీ ఏర్పాట్లు

పఠాన్‌చెరు మార్చి 27 (యుగార్షవాణి) పటాన్ చెరు పట్టణ పరిధిలోని శ్రీ మహంకాళి శ్రీ రామ మందిరంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు అలయ కమిటీ ట్రైనర్ గాయం శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం అలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను గాయం శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఎప్పుడూ లేనంతగా ఈసారి కని విని ఎరుగని రీతిలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.కళ్యాణ మహోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా మహా అన్నదాన కార్యక్రమం సాయిబాబా గుడి ఆవరణలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం నుండి బ్రహ్మోత్సవాల ప్రారంభమై శుక్రవారం ఊరేగింపుతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని గాయం శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి మంచినీటి వసతి, క్యూ లైన్ ఏర్పాట్లు, భక్తులు కూర్చోవడానికి కన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గాయం శ్రీధర్ రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలనూ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో మెడికల్ క్యాంపు

తూప్రాన్ మార్చి 27 (యుగార్షవాణి) తూప్రాన్ మున్సిపల్ పోతరాజు పల్లి కూనన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో అనారోగ్యంతో బాధ పడుతూ కన్ తరగతి చదువుతున్న పొంజు వసుధైవదంతో పాటు బాలిక అస్వస్థతకు గురి కావడంతో జ్వరం రావడంతో సామాజిక ఆరోగ్య కేంద్రం వారు పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపు లో భాగంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాఠశాలలో జ్వరాలు కొందరికి రావడంతో మిగతా కొందరు బాలికలను తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. పాఠశాల ఆవరణ ఆరోగ్యకరంగా లేకపోవడం దోమలు నివాసణకు ఎలాంటి చర్యలు లేకపోవడం, వసినరాలు ఆపరకుళత ఉండడంతో బాలికల తల్లిదండ్రులు ఆందోళనకు చెంది వారిని తమ ఇంద్రలోకి తీసుకెళ్లారు. ఇకనైనా పాఠశాల ప్రాంగణం, పాఠశాల చుట్టూ ఉన్న పరసర ప్రాంతా లను యాజమాన్యం, అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తూ తెలిపారు.

పేదలకు వరంగా కళ్యాణ లక్ష్మి

రాజేంద్రనగర్ మార్చి 27 (యుగార్షవాణి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను నార్సింగి మున్సిపల్ వైర్ పర్సన్ రేఖ వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్ కౌన్సిలర్ కౌన్సిలర్ గంధి శివారెడ్డిలతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అనంతరం అయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ పేదల ప్రభుత్వమని రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి దగ్గరవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.చోళులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నేతలు రెవెన్యూ అధికారులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వీరప్ప జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చెరు మార్చి 27 (యుగార్షవాణి) పటాన్ చెరు మండలం కర్దనూరు గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీశ్రీశ్రీ వీరప్ప స్వామి కొమరతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ కుమార్,గోల్డాండ్ లక్ష్మణ్, గ్రామ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు మార్చి 27 (యదార్థవాది) పోషన్ పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర డిగ్రీ కళాశాలలో చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సందర్భంగా సిడిపిఓ లక్ష్మమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల మహిళలకు, పిల్లలకు బలాన్ని ఇవ్వటమే కాక ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో చిరుధాన్యాలు ఉపయోగ పడతాయని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులచే పోషణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, సూపర్వైజర్లు లక్ష్మీదేవి ఆసియా బాలీశ్వరి, లక్ష్మీ నారాయణమ్మ, షాహిన్ బేగం అంగన్వాడీ టీచర్లు స్వరూప, స్వర్ణలత ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

చిలకలూరిపేట మార్చి 27 (యదార్థవాది) రోడ్డు ప్రమాదం లింగంగుంట్ల అప్పాపురం మధ్యలో స్పిన్నింగ్ మిల్ ఎదురుగా యాక్సిడెంట్ జరిగింది.రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న నాదెండ్ల 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బంది ఈఎంటి అఖిల్ పైలెట్ శ్యామ్ నలుగురికి ప్రథమ చికిత్స చేసి చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేత

చిన్నంబావి మార్చి 27 (యదార్థవాది) చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పెద్దదగడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గూడెపు ప్రభావతమ్మ జ్ఞాపకార్థం భర్త ఇంద్రసేనారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులకు పద్దేనిమిది వేలు విలువగల పది ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు ఉచితంగా అందించడం సంతోషకరంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతల సాయం చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్య తండాలో పోషణ పక్వాడ

విద్యార్థులకు చిరుధాన్యాలపై ఐసిడిఎస్ అవగాహన
విద్యార్థులకు హెచ్ బి పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

కారేపల్లి మార్చి 26 (యదార్థవాది) పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు పిల్లల తల్లులకు చిరుధాన్యాలపై స్థానిక సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యుపిఎస్ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణీలకు చిరుధాన్యాలు వాడకం, పెరటి తోటల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి,పోషణ పక్వాడ ప్రతిజ్ఞ ను విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బానోత్ భుల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ 2023 వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా పరిగణించడం జరిగిందని, చిరుధాన్యాల వాడకం వల్ల మనిషికి కావలసిన పోషకాలను అందుతాయని చిరుధాన్యాలలో క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆకుకూరల్లో కూడా క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని, ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు , ఆకుకూర లు, పండ్లు ఉండేలాగా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలను హెచ్ బి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజినీ, సరిత ఏఎన్ఎంలు రాధా విజయ, అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, అన్నమ్మ, సరస్వతి, కుమారి సుజాత, ఆశా కార్యకర్త రాధా పిల్లల తల్లులు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

కుంటామని ప్రసి అకాడమి చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. సోమవారం కూకట్పల్లిలోని చిత్తారమ్మ దేవాలయం ప్రాంగణంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) కూకట్పల్లి నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్లం నారాయణతో పాటు టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో పనిచేస్తున్న పాత్రికేయులందరికీ అక్రిడేషన్ అందించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తూ వస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జర్నలిస్టులకు స్థానిక ఎమ్మెల్యేలు ఇళ్ల స్థలాలు అందిస్తూ వస్తున్నారని చెప్పారు. కూకట్పల్లి శేర్లింగంపల్లి నియోజకవర్గాలలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. అనంతరం ఆస్కానీ మారుతి సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుండి మొదలుకొని మండల స్థాయి వరకు పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లతోపాటు ప్రభుత్వ పథకాలు అందేలా యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కూకట్పల్లి కమిటీ నూతన అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి భాస్కర్ చారిలకు నియామక పత్రాలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విద్యా వెంకట్, ఆర్మే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, మల్లేశం, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంధం రాములు దరువు అంజన్న పి వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేత

బుర్గంపాడు మార్చి 27 (యదార్థవాది) బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామ జిల్లాపరిషత్ పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన ఫ్రెండ్స్ యూత్ ట్రస్ట్ సభ్యులు పరీక్ష సామాగ్రి అయినటువంటి ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సు మొదలగు మెటీరియల్ అందించి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఈ ట్రస్ట్ సభ్యులు కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా మహమ్మారి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలకు స్వచ్ఛందంగా సహాయం చేశారు. గోదావరి వరదలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో అనేక సహాయ సహకార సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురు అభాగ్యులకు బాసటగా నిలిచారు. అదేవిధంగా తలసేమియా వంటి వ్యాధితో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ట్రస్ట్ కు వచ్చిన విరాళం కూడా ఆర్థిక సహాయంగా దానం చేస్తూ మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో ఈ ఫ్రెండ్స్ యూత్ ట్రస్ట్ వారు ముందుకు వెళ్లడం విశేషం అనంతరం ట్రస్టు సభ్యుడు నందు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసుకోవాలని అందుకు కావలసిన వసతులు సమకూర్చుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. విద్య పట్ల తాము ఎప్పుడు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని . భవిష్యత్తులో ప్రతి విద్యార్థి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఫ్రెండ్స్ ట్రస్ట్ అధినేత వ్యాఖ్యానించారు.

సిరి ధాన్యాలపై అవగాహన సదస్సు

వరంగల్ మార్చి 27 (యదార్థవాది) వరంగల్ జిల్లా గీసుగొండ మండలం జెడ్ పిహెచ్ఎస్ కొమ్మాల పాఠశాలలో అంగన్వాడి ఉపాధ్యాయులచే పోషణ మాసం సందర్భంగా విద్యార్థులకు సిరిధాన్యాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు,అనంతరం మంచి ఆరోగ్యం కొరకు ఏ ఆహారం తీసుకోవాలి అనే అంశం పైన వ్యాసరచన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాడి రాము మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి మంచి ఆహార పదార్థాలు తీసుకోవాలని ప్రభుత్వం 2023 సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించినందున వాటి ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న విషయాన్ని మీ తల్లిదండ్రులకు తెలియపరచాలని,సర్దెన పోషక కలిగిన పదార్థాలు మాత్రమే తీసుకోవాలని అన్నారు.అంగన్వాడి ఉపాధ్యాయురాలు జూలరి సునీత మాట్లాడుతూ సిరి ధాన్యం మనకు ఆరోగ్య దాయమని అని కొర్రలు,సామలు, అరికలు, ఊదలు అందు కొర్రలులు తినడం ఎంతో ఆరోగ్యకరమైనవని అందుకే ప్రభుత్వం 2023 సంవత్సరాన్ని సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని అన్నారు. అనంతరం విద్యార్థులు అందరి చేత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను విద్యార్థులందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతాదేవి విశ్వేశ్వరరావు, రాజిరెడ్డి,మాలతి, కుమారస్వామి,లలిత,రేణుక అంగన్వాడి ఉపాధ్యాయులు మామిడి భాగ్యలక్ష్మి, జన్ను రాధ వాంకుల సుశీల వాంకుడోత్ శాంతాబాయి అజ్మీర భవాని శంకర్లు తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట

కట్ట మైసమ్మ దేవాలయానికి 10 లక్షల విరాళం
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

లిమిన్ పూర్ మార్చి 27 (యదార్థవాది) నూతన దేవాలయాల నిర్మాణాల ద్వారా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. అనంతరం పిఎన్ఆర్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారాలు అందించడంతో పాటు పురాతన ఆలయాలను పునర్మిస్తున్నామని తెలిపారు.కట్ట మైసమ్మ దేవాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ఇటీవల 10 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పొందురంగారెడ్డి,వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు బీరంగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బంటు శివ, ముదిరాజ్ సంఘం నాయకులు,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయికృష్ణ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

రామంతపూర్ మార్చి 27 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ బగాయత్ లోని సాయి కృష్ణ కాలనీలో ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతూ ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రూ.25 లక్షల వ్యయంతో చేపట్టే డ్రైనేజీ పనులకు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తో కలిసి రామంతపూర్ కార్పొరేటర్ బందారు శ్రీవాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కార్పొరేటర్ బందారు శ్రీవాణి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమానికి జల మండలి అధికారులు జిఎం సంతోష్ కుమార్, డి జి ఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ పల్లె రవీందర్, స్థానిక బిజెపి నాయకులు తాళ్ల బాలకృష్ణ, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఈల్లిటం నరసింహారెడ్డి, పడిగం నగేష్, పెర్రీ శ్రీనివాస్, జక్క పర్వతాలు, అక్కర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణపేటలో పోలీసుల ప్రజావాణి

నారాయణపేట మార్చి 27 (యదార్థవాది) జిల్లా పోలీసు కార్యాలయంలోఎస్పీ.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తొమ్మిది మంది బాధితులు జిల్లా ఎస్పీని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి అని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించి నచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు, బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు, నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలని సూచించారు.

కుమారిని విహిహ వెదుకకు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హాజర్డై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, మోసెస్ ,ఇస్రూన్ తదితరులు పాల్గొన్నారు.
ఎడ్లపాడు మార్చి 27 (యదార్థవాది)

అపక్ పల్లి శివారులో సోమవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. నారాయణపేట శాసన సభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు ఐ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
నారాయణపేట మార్చి 27 (యదార్థవాది)



మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపం చాయతీ కాళ్ళ కల్ గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్, కోనాయిపల్లి జిల్లా నాయకులు చంద్రశేఖర్ అనుచరుడు నేపాల్ దేశ రాజధాని ఖాట్మాండు నగరంలోని పశుపతినాథ్ మందిరాని సందర్శించి ప్రత్యేక పూజలో భాగంగా శివునికి అర్చన అభిషేకాలు నిర్వహించారు.
మనోహరాబాద్ మార్చి 27 (యదార్థవాది)

శ్రీనివాస కాలనీ నూతన కార్యవర్గం

ఉప్పల్, మార్చి 27 (యదార్థవాది) ఉప్పల్ శ్రీనివాసా కాలనీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సర్వే నెం. 200 కాలనీ అసోసియేషన్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కాలనీ అధ్యక్షునిగా సి. హెచ్. జానకిరామరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. బిక్షపతి, ఉపాధ్యక్షులుగా పిసాటి అంజిరెడ్డి, రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.గిరి, సంయుక్త కార్యదర్శి పి. చంద్రగుప్త, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా జి. రాజు, కోశాధికారిగా ఐ. తిరుపతిరెడ్డి, మహిళా అధ్యక్షురాలిగా కె. అనిత, యూత్ కమిటి అధ్యక్షునిగా శ్రీకాంతాచారి, ప్రధాన కార్యదర్శిగా కిషోర్, చీఫ్ అడ్వయిజర్ గా శేఖర్ రావు నియమితులై నట్లు పిసాటి అంజిరెడ్డి తెలిపారు. కాలనీ సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయానికి విరాళం

శంకర్ పల్లి మార్చి 27 (యదార్థవాది) అయ్యప్ప స్వామి దేవాలయమునకు లక్ష రూపాయలను విగ్రహమునకు విరాళముగా గంటి శశిధర్ పటేల్ నీరజ (ప్రసన్న) కొత్తపేట వాస్తవ్యులు,సోమవారం శంకర్‌పల్లి అయ్యప్ప సేవా సమితి సభ్యులు,మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగంకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరాళం అందించిన వారి కుటుంబ సభ్యులందరిపై శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీర్వాదాలు యేల్లప్పుడు ఉండాలని కోరారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు దండు మోహన్, విశ్వేశ్వర్, ప్రవీణ్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

మహిళా మృతి: నిందితుని కోసం గాలింపు

కుకునూరు పల్లి, మార్చి 27 (యదార్థవాది) : తిమ్మారెడ్డిపల్లి సబ్ స్టేషన్ దగ్గర తెల్లవారుజామున మహిళను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయిందని తనతో పాటు ఉన్న వల్లిపు మల్లమ్మ చేసిన ఫోన్ కాల్ పై మహిళను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విచారణలో భాగంగా గాయపడిన స్త్రీ స్నుహలోకి రాలేదు. తనతో పాటు ఉన్న వల్లిపు మల్లమ్మను విచారిస్తుండగా తెలిసినవేమనగా ఎవరో ఒక వ్యక్తి రతితను ఒక పసుపైన రాడ్డు లాంటి ఆయుధంతో తలపై దాడి చేశారని తెలిసింది. చికిత్స పొందుతూ రతిత సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్న సమయంలో చనిపోయింది. ఇట్టి విషయంపై కుకునూరు పల్లి ఎస్ఐ వుపు రాజ్ మర్డర్ కేసు నమోదు చేసి విచారణను తొగుట ఇన్స్పెక్టర్ కమలాకర్ కి అప్పు చెప్పారు. సంఘటన స్థలాన్ని ఆసుపత్రిని గజ్వేల్ ఏసిపి రమేష్ వచ్చి విచారణ పరిశీలించారు. నిందితుడిని వీలైనంత త్వరగా పట్టుకొని శిక్షపడేలాతగుచర్యలు తీసుకుంటామని తెలిపినారు.

గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

పిపేపక, మార్చి 27 (యదార్థవాది) గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకున్నప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పిరపేక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని అన్నారు. సోమవారం పిపేపక మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే న్యూట్రిషియన్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతిరోజు గర్భిణీలు ఆశా కార్యకర్తలు చెప్పిన విధంగా పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. సుఖ ప్రసవానికి ప్రతిరోజు యోగా ఎక్సర్సైజులు తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుడుంబా విక్రేత అరెస్ట్

గాన్ల, మార్చి 27 (యదార్థవాది) గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసిన ఘటన సోమవారం గాన్ల మండలంలో జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాజీ తండా గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు భూక్య వీరు అనే వ్యక్తి ఇంట్లో ప్రభుత్వంచే నిషేధించబడిన నాటు సారాను తయారు చేసి అమ్ముతుండగా పట్టుకుని అతని వద్ద నుండి సుమారు 15 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి వీరుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారా ను తయారు చేసిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రో లింగ్ నిర్వహించిన వారిలో పోలీసు సిబ్బంది శ్రీనివాస్ మంగీలాల్ రాము తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం: డా.వడ్డేపల్లి

అడ్డగూడూరు, మార్చి 27 (యదార్థవాది): మండలంలోని చౌళరామారం గ్రామానికి చెందిన దర్గనాల ఎల్లమ్మ, ఎలిమినేటి తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి రవి సోమవారం మృతుల సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల మధుసూదన్ రెడ్డి, అల్లం వెంకన్న, నిమ్మనగోటి భాను, చింతల శ్రీకాంత్, దుస్సా వెంకన్న, కమ్మంపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కాళీ మాత అవతారంలో చిన్నారులు

కంఠి, మార్చి 27 (యదార్థవాది) కంఠి మండలంలోని ఎన్నేమారి గ్రామంలో ఘనంగా ఆళంద హరినామ సప్త నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో పోనమ్మ,కేశమ్మ,లక్ష్మీమాత దేవాలయాలను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా సప్తమ వేడుకలు అలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ కమిటీ అధ్వర్యంలో అన్నదాన ఏర్పాటు చేశారు.ప్రతి ఏటా ఈ సప్తమ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మహిళలు నిండు కలశాలతో గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. భజా భంత్రీ నడుమ దేవిభరణ చేపట్టారు.అదేవిధంగా దేవాలయాల వద్ద దేవతలకు నైవేద్యాలు సమర్పించారు.దీక్ష చేపట్టి స్నుత్యాలు చేశారు.

కంటి పరీక్షలు తప్పనిసరి: ఉషారాణి

రాజేంద్రనగర్, మార్చి 27 (యదార్థవాది): కంటి సంబంధిత పరీక్షలను ప్రతి ఒక్కరు చేయించుకొని కంటి సమస్యను దూరం చేసుకోవాలని నార్సింగి మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం మార్చి 28 నుండి ఏప్రిల్ 10 వ తేదీ వరకు నార్సింగి మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రతి ఒక్కరు ఉచిత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళద్దాలు ఉచిత మందుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

విదేశాల్లో కౌన్సిలర్..

మురికి కూపంలో వార్డు ప్రజలు

అభివృద్ధికి ఆమడ దూరంలో 13వ వార్డు
కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంతోష్ సునీల్

చొప్పదండి, మార్చి 27 (యదార్థవాది) చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో ఎన్నికల ముందు వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పి స్థానిక కౌన్సిలర్ చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్యలు విదేశాల్లో ఉంటూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ సునీల్ ఆరోపించారు. సోమవారం చొప్పదండి పట్టణంలోని 13వార్డులో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ సునీల్ వార్డులో పర్యటించగా స్థానిక వార్డు ప్రజలు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య సమస్యలు గాలికి వదిలేసి పట్టించుకోవడంలేదని అన్నారు. సమస్యలైన సిటీ సరఫరా పారుదల్య వసులు, మురుగునీటి కాలువలు హస్తవ్యస్తంగా, ఎక్కడవదికి అక్కడ దంపింగ్ యార్డ్‌లా చెత్త పేరుకుపోయి, పందుల స్వైర విహారం వృద్ధి చెంది రోగాల బారిన వార్డు ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో కరెంటు స్తంభాలు లేక ఇంట్లపై నుండి కట్టిలు పాతుకొని కరెంటు కరెంటు తీగల నుండి వాదుకుంటున్నామని వాపోయారు. వాటర్ ట్యాంక్ శిథిలావస్థలకు చేరుకొని సిమెంటు పెల్లలు ఇంట్లపై పడుతూ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ఇండ్లలో నివసిస్తున్నామని అన్నారు. గిలిచి మూడు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ ఏ సమస్య పట్టించుకోకుండా వైస్ చైర్ పర్సన్ విదేశాల్లో ఉంటున్నాడని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాట తప్పిన స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే స్పందించివార్డు ప్రజల సమస్యలను పరిష్కరించలేని పక్షాన వార్డు ప్రజల తో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ సునీల్ అన్నారు.

పోస్టల్ ఖాతాలకు ఆధార్ తప్పనిసరి

కేంద్ర పథకాలను నేరుగా పొందే వెసులుబాటు
ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ జగదీష్

పిపేపక, మార్చి 27 (యదార్థవాది) పోస్టల్ కార్యాలయాల్లో గతంలో పియిసిగదారులు చేసుకున్న ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ జగదీష్ తెలిపారు. సోమవారం పిపేపక మండలం సింగిరెడ్డిపల్లి తపాల కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామంలోని పోస్టల్ పియిసిగదారులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఖాతాలకు తప్పనిసరిగా ఆధార్ సీడింగ్ చేసుకోవాలని సూచించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి పొందే అన్ని రకాల సబ్సిడీలను నేరుగా పొందే అవకాశం లభిస్తుందని వారికి అవగాహన కల్పించారు. అంతేకాక పోస్టల్ శాఖ అధ్వర్యంలో అనేక ఉపయోగకరమైన పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పోస్టల్ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ గురించి ప్రత్యేకంగా వివరించారు. ఆ పాలసీ వాళ్ళ వచ్చే ప్రయోజనాలను సవివరంగా వివరించి వినియోగదారులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపే విధంగా వారికి వివరించడం జరిగింది.



మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో సింగిరెడ్డిపల్లి బ్రాంచ్ కార్యాలయాన్ని ఆధార్ సీడింగ్ కేంద్రంగా గుర్తించడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్‌మాస్టర్ గుంటుపల్లి సర్వేశ్వరరావు, శ్రీరామ్ శ్రీనివాసరావు ఉదయ్ కిరణ్, బల రామారావు, వున్నాం విజయ్, గ్రామస్తులు భద్రయ్య సాంబశివరావు, సారంగదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ కాలనీలో.. రేపు ఆత్మీయ సమ్మేళనం

పవకీషన్‌పేట్, మార్చి 27 (యదార్థవాది): జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీలో ఈ నెల 29న ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ముఖ్యఅతిథిగా మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి విచ్చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీలో జల్పల్లి శ్రీరామ్ కాలనీ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశము అందుబాటులో ఉన్న నాయకుల సమావేశం కావడం జరిగింది. సమావేశంలో ముఖ్యంగా ఆత్మీయ సమ్మేళన సభ భారీ ఎత్తున కనీ వినీ ఎరుగని రీతిలో సక్సెస్ చేయాలని ముక్తకంఠంతో నాయకులందరూ తీర్మానం చేయడం చేశారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు 18 వ వార్డు కౌన్సిలర్ కె లక్ష్మీనారాయణ, 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్,జల్పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్,యువ నాయకులు యంజాల అర్జున్,మున్సిపల్ టీం సెల్ అధ్యక్షులు.ఉన్నమారి నిరంజన్ సీనియర్ నాయకులు దూదల సుధాకర్ గౌడ్,నూరెడ్డి సత్య రెడ్డి,మాజీ ఎంపీటీసీ వర్యులు దూదల శ్రీనివాస్ గౌడ్,జల్పల్లి మున్సిపాలిటీ సోషల్ మీడియా ఇన్చార్జి వాసు బాబు,మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నం రాజేష్,మహిళా ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ, మారుతి,శంకర్ హాజరయ్యారు.

ఉపాధి ఉద్యోగ అవకాశాలు కరువు

న్యాయం జరిగేవరకు రాహుల్ గాంధీ వెంట ఉంటాం
సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ నాయకులు

బాలాపూర్, మార్చి 27 (యదార్థవాది): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో నిరుపేదలు, గిరుద్యోగ యువతకు నష్టం వాటిల్లిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేసినందుకు నిరసనగా జిల్లెల గూడ గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైస్ ఛైర్మన్‌లు మల్ రెడ్డి రంగారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి సంజీవ్‌ముదిరాజ్ సుదర్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ అవేరందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవ్ ధాస్సర్ రెడ్డి, మేయర్ దిగిరింత పాలితా నర్సింహారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీని చూస్తే మోడీకి భయమేస్తోందని, పార్లమెంట్‌లో అదానీ భాగోతం బయట పెడ్తారని ఆయనను పార్లమెంట్ కు రానీయకుండా కుయుక్తులతో సభ్యత్వం రద్దు చేసి వారి చేతకాని తనాన్ని చాటుకున్నారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జితేందర్, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, శేఖర్ గౌడ్, పిసిసి సెక్రెటరీ శివ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ బంగారి బాబు, ఎరుకల వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, నియోజక వర్గం యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, పీర్జాదే మున్సిపల్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, జయమ్మ, సిద్దాల శ్రీకాంత్ చల్లా బాల్ రెడ్డి, నవారు ములాజిద్దీన్, వెంకట్ గౌడ్ ధనుంజయ్ రాజ్ కుమార్, మధుసూదన్, గజ్జే మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, కేసరి యాదిరెడ్డి వార్డ్ మెంబర్, అధ్యక్షులు బి బ్లాక్ మహేశ్వరం రాజా ప్రతాప్ రెడ్డి వెంకటేష్ గౌడ్ అమ్మతా నాయుడు, జల్పల్లి జిల్లా మైనార్టీ నాయకులు హమీద్ భాం, సాబు ధాస్సర్ రెడ్డి జిల్లా డివిజన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వివిధ కార్యవర్గ సభ్యులు అందరూ మహిళ ఎస్ ఎస్ యూత మైనార్టీ సెల్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం జన చైతన్య యాత్ర మునుగోడులో బైకు ర్యాలీ

మునుగోడు, మార్చి 27 (యదార్థవాది) దేశ పరిరక్షణ కోసం, సిపిఎం అధ్వర్యంలో జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో సిపిఎం జన చైతన్య యాత్ర జయప్రదం చేయాలని బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పోకలకు చూస్తుంటే నియంతృత్వ పాలనను తలపిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేనట్లుగా ఉందని ఆరోపించారు. నేడు కోర్టులను చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఉన్నారపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశ సమైక్యత సమగ్రత లౌకిక తత్వాన్ని కాపాడాల్సిన కర్తవ్యం ప్రజల ముందు ఉన్నదని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని తొంగిచూచాలని దాని స్థానంలో మనుస్మృతిని తేవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా జబీపల ఆ పార్టీ విధానాలు చూస్తుంటే అవగతం అవుతుందని అన్నారు. 27వ తేదీన చిట్యాల మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే బహిరంగ సభకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ జాలకరెడ్డి రంగారెడ్డి చెరుపల్లి సీతారాములు నంద్యాల నరసింహారెడ్డి మల్లు లక్ష్మి మరి రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొనున్నట్లు తెలిపారు. జన చైతన్య యాత్ర సభలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

కీసర, మార్చి 27 (యదార్థవాది) నాగారం పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డులలో సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నాగారం మున్సిపల్ పరిధిలో వార్డులలో శంకుస్థాపన చేసిన పనులాలు ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.9.20 లక్షలతో హెచ్ పీ పెట్రోల్ బంక్ నాగారం నుండి కీసర రోడ్డు వరకు 10 వ వార్డ్ లో బి ఆర్ రోడ్డు పనులకు, ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో 20 వ వార్డులో కోటితో కాంంపు కృష్ణనివాలకు, ఎల్‌ఆర్‌ఎస్ నిధులు రూ.90 లక్షలతో 6వవార్డులోని శిల్పా నగర్‌లో పార్క్‌ను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కొంకట్టు చంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ బందారి వీరేశం గౌడ్, కమీషనర్ వాణి రెడ్డి,వివిధ వార్డ్‌ల కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ డి ఇ ఇ సుధర్శనం రఘు,మేనేజర్ చంద్ర శేఖర్,సానిటరీ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గరీబోళ్ల ఇళ్లకు దారి చూపించండి

షాద్ నగర్, మార్చి 27 (యదార్థవాది) అంబులెన్స్ కు దారి ఇవ్వింది గరీబోళ్ల ప్రాణాలను కాపాడండని ఫ్లైస్ అధికారులు కృషి చేయాలని టీఆర్ఎస్ పార్టుగర పట్టణ మాజీ అధ్యక్షులు నడికూడ యాదగిరి యాదవ్ కోరారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ఫ్లైస్ స్టేషన్ (పీడబ్ల్యూఐ) కార్యాలయంలో దక్షిణ మధ్య ఫ్లైస్ షాద్నగర్ పర్యవేక్షణ సీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ అంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో ఫ్లైస్ కోటర్స్ మెనకాల ఫ్లైస్ ప్రహారీ గోడ నిర్మిస్తూ ఉండడంతో గత మన్నీ సంవత్సరాల క్రితం నిర్మించుకున్న 40 కుటుంబాల ఇళ్లకు దారి లేకపోవడం, ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు అంబులెన్స్ పోయేందుకు కూడా దారి లేకపోవడం బాధాకరమని వివరించారు. గరీబోళ్ల సమస్యను ఫ్లైస్ జీఎం అరుణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లాలని, తద్వారా మాకు అంబులెన్స్‌కు దారి ఇప్పించాలని నడికూడ యాదగిరి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు క్రావ్ కుమార్, నరసింహులు యాదవ్, విప్పరి నరేష్, అలీ, ఉదయ్, హరి తదితరులు పాల్గొన్నారు.

జనప్రియ అధ్యక్షునిగా మహమూద్ అలీ

రామంతపూర్, మార్చి 27 (యదార్థవాది) రామంతపూర్ లోని జనప్రియ అరవింద్ అమన్యూ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కు 2023-25 రెండు సంవత్సరాలకు గాను సోమవారం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. సంక్షేమ సంఘం పాలకవర్గానికి జరిగిన ఎన్నికల్లో పాపురం గుర్తుతో పోటీలో దిగిన మండ్ మహమూద్ అలీ ప్యానల్ తన ప్రత్యర్థి కారు గుర్తుపై పోటీ చేసిన ఆనుకి రెడ్డి ప్యానల్ పై విజయం సాధించారని ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన కొల్లూర్ వర్మనాథం ప్రకటించారు.ఇట్టి ఎన్నికలను పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగిందని తెలియచేశారు.ఇట్టి పాలక వర్గం కాలపరిమితి రెండు సంవ వరకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం లో ప్రస్తుత పాలకవర్గం, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు తమతమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారని వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లకు బిజేతలు కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా కృయంటు పాతారి బాలా రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి, నివాసం ఇ.నెం.18-14-198/1, మానుకునగర్, సిద్దిపేట పట్టణ మరియు జిల్లా-502103, సెల్: 9948965967 గారి మాదర మెతుకు దరువు స్వీర్సిపేట దివాసాలయంలకు మరియు మనస్త ప్రజలకు తెలియజేయునదేమనగా, సిద్దిపేట అర్బన్ మండలం కెమెన్యూ తహశీల్దార్ గారి కార్యాలయ ఉత్తర్వు నెం. 2200834515, తేదీ: 30.08.2022 మనుసరించి సిద్దిపేట గ్రామ ఖాతా నెం., పేపిని నెం., పట్టాదారుపైన బాలగొని చంద్రమోహన్ గౌడ్ తండ్రి భగవాన్ గారు సిద్దిపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 3441/2023 ద్వారా కొనుగోలు చేసి వల్ల పాక్కులను పొందిన (సర్వే నెం.) వ్యవసాయ భూమిని చట్టబద్ధంగా భూమిని సిద్దిపేట అర్బన్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఉత్తర్వులను పొంది లేకపుడే పేపిన స్థిర్ణ నుండి హద్దులు- తూర్పు స్థలం నెం.6, పడమర: 30 ఫీట్ల రోడ్, ఉత్తరం:30 ఫీట్ల రోడ్, దక్షిణం: ఇకరుల ఖాళీ స్థలం గా గల స్థిరం నెం.7, 7/1 లను సంబంధించిన 480 చ.గ. ఖాళీ స్థలమును కొనుగోలు చేయుటకు వా కృయంటు అంగీకరించి, తేది: 08.02.2023న సాక్షుల సమక్షమున విక్రయ ప్రతి పేల భాగముగా కొంత మొత్తమును బాలగొని చంద్రమోహన్ గౌడ్ తండ్రి భగవాన్ గారికి వెల్లించి విక్రయ ఒప్పందము కుదుర్చుకొనినారు. ఆట్టి విక్రయ ఒప్పందమును గారు, వ్యవహారిక భూమిగా జారీ చేసిన ఉత్తర్వులనుసరించి చేయుటకి లేకపుడే స్థిర్ణ నుండి స్థిరం నెం.7, 7/1 లకు సంబంధించిన 480 చ.గ.లకు ఖాళీ స్థలమున్ను బాలగొని చంద్రమోహన్ గౌడ్ 33 తండ్రి భగవాన్ గారికి విక్రయ దస్తావేజును ప్రాయించుకొని, రిజిస్టర చేసుకొని, విక్రయస్థిని వా కృయంటు స్వాధీనము చేయుటకు ఏర్పాటుమున గా రెవెన్యూ రిజిస్ట్రేషన్, పేపిని పట్టాలందున్న మరియు సిద్దిపేట అర్బన్ మండల రెవెన్యూ తహశీల్దార్ గారి జారీ చేయబడిన ఉత్తర్వు నెం. 2200834515, తేదీ: 30.08.2022 ప్రకారము ఎన్‌ఓసీనా, ఎసైడ్ తక్కీదులను, అభ్యంతరములున్నచో తేదీ: 30.08.2022 లోపల అభ్యంతరములున్నచో తగు పత్యాధారములతో తమ అభ్యంతరములను 07.04.2023 తేదీలోగా సాయంత్రం లోగా రిందుంచిన వ్యక్తులకు గాని సిద్దిపేట జల్లా కలెక్టర్, సిద్దిపేట అర్బన్ మండల రెవెన్యూ తహశీల్దార్, సిద్దిపేట అర్బన్ సబ్ రిజిస్ట్రార్ గారలకు అభ్యంతరి వారికి సమర్పించి అభియాన వివరణ వారు (అనగా న్యాయ స్థానము మరియు అప్పలేట్ అధికారులు) జారీ చేసిన రోజు ప్రతిని దినపత్రికలు చేసిన వారు ఆంధ్రజ్యోతి, ఈ తదుపరి ఎటువంటి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఆట్టి రిజిస్ట్రార్ దస్తావేజు నెం. 3141/2023 మరియు 2200834515, తేదీ: 30.08.2022 నమునుండి లేఖరుల చేసిన స్థిర్ణ నుండి స్థిరం నెం.7, 7/1 లకు సంబంధించిన 480 చ.గ.ల ఖాళీ స్థలమున్ను పేపిరిపి ఎలాంటి ఖక్షేపణలు గాని, అభ్యంతరములు లేవని తేదీ:11.04.2023 మంగళవారం రోజున గాని ఏ తదుపరి గాని ఏ విక్రయ దస్తావేజు బాలగొని చంద్రమోహన్ గౌడ్ తండ్రి భగవాన్ గారికి ప్రాయించుకొని, రిజిస్టర్ చేయించుకొని, విక్రయస్థిని స్వాధీనము చేయుటకును వా కృయంటు తగు చర్యలు గైకొనుచున్న, ఈ ఖరీదారుల ప్రతినిధిగా బాధ్యత వహించిన వ్యక్తులు ఎవరైనా ఈ ఖరీదారుల పురుష్కరంచిని నిశ్చాలమాలో స్పందించుకొని చూచుకుమార్థ ఉత్పన్నమగు సమస్యలకు సంబంధించిన, సంబంధిత ప్రజా అధికారుల వద్దకైగాలుగా బాధ్యత వహించాల్సి ఉంటుందని, వా కృయంటు బాధ్యత కాదని, తెలియజేయుచున్నాను. లోగుంల లోపల చట్టరిల మరియు ప్రభుత్వ ఉత్తర్వుల సక్రమంగా ఉన్నప్పుడే దిన్ను కల్లాల ఏర్పాటుకు సాధ్యత.

VARUKOLU RAJALINGAM, M.A., LL.B.
Advocate
Press Club Complex, Near Court & Gandhi Chok,
Siddipet town & Dist-502103, Cell: 9959566107

తేదీ: 27.03.2023

దీని ప్రతులు

1) గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి దొరవర రాష్ట్ర మంత్రి మండలి మంత్రులకు, 2) గౌరవ జిల్లా కలెక్టర్, సిద్దిపేట, 3) సిద్దిపేట రెవెన్యూ డివిజన్ అధికారి, 4) సిద్దిపేట మండల రెవెన్యూ తహశీల్దారు, 5) సిద్దిపేట పురపాలక సంఘ కమిషనర్, 6) సిద్దిపేట పట్టణ సబ్ రిజిస్ట్రార్, 7) ఎన్నెన్నల్ల గ్రామ పంచాయతి కార్యదర్శి గారలకు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.